ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుధ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 29 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 131 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గుడ్ న్యూస్.. తగ్గిన బంగారం ధర



# బోనమెత్తిన భాగ్యనగరం..



**హైదరాబాద్ జూలై 28 (అక్షరం న్యూస్):**
నెత్తిన బోనమెత్తిన ఆడబిడ్డల భక్తి పారవశ్యం.. అమ్మవారు ఆవహించి సిగమూగిన శివసత్తుల పూనకం.. ఒంటి నిండా పసుపు ధరించి, ముఖానికి మెరిసే రంగులద్ది, చేతిలో కొరడా ఝుళిపిస్తూ పోతరాజుల వీరంగం.. డప్పు చప్పుళ్లు, పోరగాళ్ల చిందుల నడుమ ఆదివారం హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల పండుగ జోరుగా సాగింది. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాల్లో వేడుకలు అంబరాన్నంటాయి. ఇక్కడి ప్రముఖ ఆలయమైన లాల్‌దర్వాజ సింహవాహిని మహంకాళి దేవస్థానంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. మహాకాళికి కొత్త బట్టలు పెట్టి, బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏటా లాల్‌దర్వాజలో ఉత్సవాలు జరిగే రోజునే నగరవాసులందరూ బోనాల పండుగను జరుపుకుంటారు. పండుగ సందర్భంగా నగరంలోని వివిధ ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లకు కోళ్లు, యాటలతో భక్తులు మొక్కులు చెల్లించారు.

మహిళలు అమ్మవార్లకు తొట్టెలు కట్టారు. విద్యుత్ దీపాల వెలుగులు, రంగు రంగుల పూలతో చేసిన అలంకరణలతో ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. బోనాల నేపథ్యంలో నగరంలోని వివిధ ఆలయాలకు రాజకీయ ప్రముఖులు తరలివెళ్లారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లాల్‌దర్వాజ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. అమీర్‌పేటలోని కనకదుర్గ అమ్మవారిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. లోయర్‌ట్యాంక్ బండ్ శ్రీకనకాల కట్టమైసమ్మ దేవాలయంలో మంత్రి శ్రీధర్‌బాబు పూజలు చేశారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మీర్ ఆలం మండి మహా కాళేశ్వర ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా, గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ రాష్ట్ర ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రాజెక్టులకు జలకళ



### నేడు శ్రీశైలం 6 గేట్ల ఎత్తివేత!
### ప్రాజెక్టుకు 4.41 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో
### జూరాల, సుంకేశుల నుంచి భారీగా వరద!
### ఈసారి జూలైలోనే తెరుచుకోనున్న గేట్లు
### నాగార్జున సాగర్‌కు 62 వేల క్యూసెక్కులు

నిరుటి ఇబ్బందికర పరిస్థితి మళ్లీ తలెత్తకుండా చేస్తూ.. వానాకాలం పంటలకు ఊపిరి పోస్తూ.. శ్రీశైలం నుంచి కృష్ణమ్మ దిగువకు పరుగులు పెట్టనుంది. జూలై నెలలోనే బిరబిరా తరలివస్తూ.. నాగార్జున సాగర్‌ను చేరనుంది. గత ఏడాది తక్కువ వర్షపాతం నమోదు కావడంతో శ్రీశైలం గేట్లు తెరుచుకోలేదు. ఈసారి ఊహించని వరదతో రావడంతో ప్రాజెక్టు కళకళలాడుతోంది. రెండు రోజుల్లో డ్యాం పూర్తిగా నిండే అవకాశం ఉంది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి ఉధృతి పెరుగుతుండడంతో జలాశయం గేట్లను ఎత్తేందుకు ఇంజనీర్లు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు 6 గేట్లను ఎత్తనున్నారు. కాగా, శ్రీశైలానికి జూరాల, సుంకేశుల నుంచి 4,41,222 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది.జూరాల నుంచి 3,60,483 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. ఈ ప్రాజెక్టు 41 గేట్లు ఎత్తారు. సుంకేశుల ద్వారా 1,46,746 క్యూసెక్కుల వరద వస్తోంది. ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం మట్టం 885 అడుగులకు గాను 873.40 అడుగులుగా నమోదైంది. నీటి నిల్వ 215.807 టీఎంసీలకు 156.38 టీఎంసీలుగా ఉంది. కుడి, ఎడమ గట్టు కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 62,847 క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ నీటి మట్టం 510.30 అడుగులకు (132.00 టీఎంసీలు) చేరింది. కుడి కాలువ ద్వారా 5,882, ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మరోవైపు, ఆల్మట్టికి 2,68,222 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 3.25 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. నారాయణపూర్ జలాశయానికి 3.20లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 30 గేట్లు ఎత్తి 3,27,366 క్యూసెక్కులను విడిచిపెడుతున్నారు. కాగా, తుంగభద్ర జలాశయానికి 1,27,100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా 33 గేట్లను ఎత్తి 1,50,798 క్యూసెక్కులను దిగువకు పంపిస్తున్నారు. ఈప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 105 టీఎంసీలకు గాను 98.21 టీఎంసీలకు చేరడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు వదులుతున్నారు. కాగా, మూసీలోకి వరద చేరుతుండడంతో 645 అడుగులు పూర్తి సామర్థ్యం కాగా.. 643.20 అడుగులకు చేరుకుంది.


### సాంస్కృతిక, వారసత్వ సంపద పరి రక్షణ
# ప్రభుత్వ బాధ్యత




తెలంగాణ సాంస్కృతిక, వారసత్వ సంపద పరిరక్షణను ప్రజా ప్రభుత్వం ఒక బాధ్యతగా భావిస్తుందని, అందుకు అవసరమైన అన్ని చర్యలను చేపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ప్రసిద్ధ కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పునరుద్ధరణ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారురాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఆగా ఖాన్ కల్చరల్ ట్రస్ట్ సహకారంతో ఈ పునరుద్ధరణ ప్రాజెక్ట్ చేపట్టారు. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్ షాహీలు.. ఇలా వేల ఏండ్ల పాటు ఆయా రాజ్యాలు తెలంగాణపై తమదైనా ప్రత్యేక సాంస్కృతిక ముద్రను వేశాయని ముఖ్యమంత్రి అన్నారు.వీటితో పాటు వేయి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం, అలంపూర్ దేవాలయాలు వంటివి వాస్తు అద్భుతాలకు మన తెలంగాణ నిలయంగా ఉందని గుర్తుచేశారు. శతాబ్దాలుగా హైదరాబాద్ నగరం 'గంగా-జమునా తెహజీబ్'గా బహుళ జాతులు, సంస్కృతుల మేళవింపుతో సామరస్యాన్ని, సహజీవనాన్ని చవి చూసిందని, ఈ సాంస్కృతిక వారసత్వం మనల్ని సగర్వంగా ఉంచుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.కుతుబ్ షాహీ హెరిటేజ్ పార్క్ పరిరక్షణలో అగా ట్రస్ట్ సహకారానికి, ఉదారతకు తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రజల తరపున ముఖ్యమంత్రి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్, ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ..


న్యూఢిల్లీ, : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తొమ్మిది రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులయ్యారు. ఇక హరిబౌ కిషన్ రావు బాగ్డే రాజస్థాన్‌గా గవర్నర్‌గా, , ఓమ్ ప్రకాశ్ మాథూర్ సిక్కిం గవర్నర్‌గా, సంతోష్ కుమార్ గంగ్వార్ జార?ండ్ గవర్నర్‌గా, రామెన్ దేకా ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా, సీహెచ్ విజయ్ శంకర్ మేఘాలయా గవర్నగా నియమితులయ్యారు .తెలంగాణ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్ర గవర్నర్‌గా, అస్సాం గవర్నర్‌గా ఉన్న గులాబ్ చంద్ కటారియా



# సోమేశ్‌కుమార్‌పై కేసు

### ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో భారీ అవకతవకలపై సీసీఎస్‌లో ఫిర్యాదు

హైదరాబాద్: తెలంగాణ వాణి జ్య పన్నుల శాఖలో రూ.1000 కోట్ల కుంభకోణంపై ఆ శాఖ కంప్యూటర్ విభాగం జాయింట్ కమిషనర్ రవి కనూరి శుక్రవారం హైదరాబాద్ సెంట్ర ల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, ఐఐటీ-హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డి ప్యూటీ కమిషనర్ శివరామప్రసాద్, పి లాంటో టెక్నాలజీస్ తదితరులపై వివిధ కేసులు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



# ఆశలు జలసమాధి

**ఢిల్లీలోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి భారీగా పోటెత్తిన వరద నీరు**
**పార్కింగ్, స్టోర్‌రూమ్‌గా వాడాల్సిన చోట లైబ్రరీ**
**ఘటనలో ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతి**
**మృతుల్లో.. బిహార్‌కు చెందిన తానియా సోని**
**24 ఏళ్లుగా సింగరేణిలో పనిచేస్తున్న ఆమె తండ్రి**
**కోచింగ్ సెంటర్ యజమాని సహా ఇద్దరి అరెస్ట్**
**సోని మృతిపై సీఎం రేవంత్, కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి**
**2వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ దారుణం: రాహుల్**



న్యూఢిల్లీ, హైదరాబాద్, శ్రీరాంపూర్, జూలై 28 (ఆంధ్రజ్యోతి): సివిల్స్ సాధించాలనే తమ కలలను సాకారం చేసుకునేందుకు దేశ రాజధాని ఢిల్లీ బాట పట్టారా ముగ్గురూ! ఐఏఎస్, ఐపీఎస్ వంటి సర్వీసుల్లో చేరి ఏదో సాధించాలని ఆశపడ్డారు. కానీ.. తమ లక్ష్యాన్ని చేరుకునేలోపే.. చదువులో నిమగ్నమై..జలసమాధి అయిపోయారు.

దేశరాజధాని ఢిల్లీలో శనివారం జరిగిందీ దుర్ఘటన. సెంట్రల్ ఢిల్లీలోని పాత రాజేంద్ర నగర్ కోచింగ్ సెంటర్లకు ప్రధాన కేంద్రం. దేశం నలుమూలల నుంచి సివిల్స్ సహా ఇతర కోచింగ్‌ల కోసం విద్యార్థులు వస్తుంటారు. అక్కడే రావూస్ ఐఏఎస్ అకాడమీ కూడా ఉంది.

శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది.

అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బిహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు.

విషయం తెలియగానే ఢిల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

కాగా తానియా సోని.. తండ్రి విజయ్ కుమార్ బిహార్‌లోని ఔరంగాబాద్ ప్రాంతవాసి. 24 సంవత్సరాలుగా ఆయన సింగరేణిలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం మంచిర్యాల్ జిల్లా శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్పీ1 గనిలో సీనియర్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పెద్ద కుమార్తె తానియా సోని డిగ్రీ, పీజీ ఢిల్లీలోనే పూర్తిచేసింది.

సివిల్స్ కోచింగ్ కోసం ఈ ఏడాదే రావూసలో చేరింది. ఈ ప్రమాదంలో ఆమె మరణించిందన్న విషయం తెలియగానే విజయ్‌కుమార్ కుటుంబం వెంటనే బయల్దేరి నాగపూర్‌కు చేరుకుని.. అక్కణ్నుంచీ విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. కాగా.. ఈ ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత (బీఎన్ఎస)లోని 105, 106(1), 115(2), 290, 35 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను.. కుటుంబ సభ్యులకు అప్పగించినట్టు తెలిపారు. కాగా.. ఈ ఘటనలో శ్రేయ యాదవ్ మరణించిన విషయాన్ని తాను న్యూస్ చానళ్ల ద్వారానే తెలుసుకున్నానని ఆమె బంధువు ధర్మేందర్ యాదవ్ తెలిపారు. 'ఆమెతో ఫోన్‌లో మాట్లాడడానికి నేను ప్రయత్నించాను.

కానీ స్విచాఫ్ వచ్చింది. కోచింగ్ సెంటర్ నంబర్ కూడా పనిచేయలేదు. దీంతో వెంటనే ఘజియాబాద్ నుంచి బయల్దేరి ఢిల్లీకి చేరుకుని ఆమె రూమ్‌కు వెళ్లాను. ఆ గదికి తాళం వేసి ఉంది. ఆమె కోసం అకాడమీకి వెళ్తే.. తనను ఆస్పత్రికి తీసుకెళ్లారని పోలీసులు చెప్పారు. అక్కడికి వెళ్తే.. ఆమె మృతదేహాన్ని చూపారా"ని వాపోయారు. ప్రమాదం శనివారం సాయంత్రం జరిగితే.. ఆదివారం మధ్యాహ్నం దాకా మృతదేహాలను తమకు చూపలేదని మృతుల కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పార్కింగ్ స్థలంలో లైబ్రరీ

రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. ఈ కోచింగ్ సెంటర్‌కు సంబంధించి 2021లో మూడంతస్తుల భవన నిర్మాణ ప్లాన్‌కు అనుమతి తీసుకున్నారు.సెల్లార్‌ను పార్కింగ్, సరకు నిల్వ (స్టోర్ రూమ్) కోసమే వినియోగిస్తామని చెప్పి.. అగ్నిమాపక శాఖ నుంచి నిరభ్యంతర పత్రం కూడా తీసుకున్నారు. కానీ, నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. శనివారం సాయంత్రం 7.10 గంటల సమయంలో ఈ ఘటన గురించి తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. కాగా, ఈ ఘటనపై స్పందించిన ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్.. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. దీనిపై న్యాయ విచారణకు ఆదేశించినట్టు ఆప్ మంత్రి అతిశీ తెలిపారు. మరోవైపు.. ఢిల్లీలో నిబంధనలకు ఉల్లంఘిస్తున్న కోచింగ్ సెంటర్లపై ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ కొరడా ఝుళిపించడం ప్రారంభించింది.

స్వాతి మాలివాల్‌కు చేదు అనుభవం

రావూస్ కోచింగ్ సెంటర్ విషాదం గురించి తెలియగానే ఆప్ ఎంపీ స్వాతి మలివాల్ ఘటనా స్థలానికి వెళ్లారు. విద్యార్థుల ఆందోళనకు సంఘీభావం ప్రకటించేందుకు వెళ్లగా ఆమెకు చేదు అనుభవం ఎదురైంది. పలువురు విద్యార్థులు ఆమెపై మండిపడ్డారు. ఈ అంశానికి రాజకీయ రంగు పులమవద్దని నినాదాలు చేశారు. ఆ తర్వాత స్వాతి మలివాల్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ మరణాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగినవి కావని, వీటిని 'హత్య'లుగానే భావించాలని అన్నారు. బాధ్యులైన ప్రభుత్వ అధికారులందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, మృతుల కుటుంబానికి రూ.కోటి చొప్పున పరిహారం అందించాలని ఆమె డిమాండ్ చేశారు.

రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి పరామర్శ

తానియా సోని మృతిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె తండ్రి విజయ్‌కుమార్‌ను ఫోన్లో పరామర్శించారు. ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి.. పెండింగ్ లో ఉన్న అన్ని ఫార్మాలిటీసన్నింటినీ త్వరగా పూర్తిచేయడంలో చొరవ తీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయాన్ని కిషన్ రెడ్డి ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా జరిగిన ఘటనలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడిన రేవంత్.. మృతుల్లో ఎవరైనా రాష్ట్రవాసులు ఉంటే బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు.

దీనికి గౌరవ్.. తెలంగాణ వాసులెవరూ లేరని, మృతుల్లో తానియా సోని బిహార్‌కు చెందిన యువతి అని, ఆమె తండ్రి విజయ్‌కుమార్ సింగరేణిలో సీనియర్ మేనేజర్‌గా మంచిర్యాలలో విధులు నిర్వహిస్తున్నారని వివరించారు. దీంతో.. వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయసహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను సీఎం ఆదేశించారు.

# గుడ్ న్యూస్..
# తగ్గిన బంగారం ధర

హైదరాబాద్: బంగారం ) అంటే మహిళలకు మక్కువ ఎక్కువ. వివిధ ఆభరణాలు ధరించేందుకు తెగ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. పెళ్లిళ్లు, ఫంక్షన్లలో డిఫరెంట్ జ్యువెల్లరి ధరించి ధగధగ మెరుస్తుంటారు. ఆషాఢ మాసంలో బంగారం ధరలు కాస్త దిగొచ్చాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తర్వాత తులం బంగారంపై రూ.10 వేల వరకు తగ్గింది. వచ్చేది శ్రావణ మాసం, అందులో పెళ్లిళ్ల సీజన్ ఉంటుంది. ఇంకేముంది ఆ సమయంలో శుభకార్యాల కోసం కొందరు ఇప్పుడే బంగారం కొనుగోలు చేస్తున్నారు. బంగారం కొని, ఆభరణాలకు ఆర్డర్ ఇస్తున్నారు. సోమవారం రోజున బంగారం ధర మరింత తగ్గింది. ముందు ముందు మరింత తగ్గే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.65 వేల వరకు తగ్గొచ్చని వివరించారు.

లహైదరాబాద్‌లో ఇలా..

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63, 240గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం రూ. 68,990గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.63,240గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ. 68, 990గా ఉంది. వెండి ధరలు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం, చెన్నై, కేరళలో కిలో వెండి ధర రూ.88,900గా ఉంది. ఢిల్లీ, ముంబై, పుణెలో కిలో వెండి ధర రూ. 84,400గా ఉంది. ఢిల్లీలో ఇలా..

ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,390గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ. 69,140గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.63,240గా ఉంది. 24 క్యారెట్ల బంగారం రూ.68,990గా ఉంది. చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.64,640గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ. 70,520గా ఉంది. బెంగళూర్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.63,240గా ఉంది. 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.68,990గా ఉంది.

# ప్రాజెక్టులకు జలకళ

మేడిగడ్డకు తగ్గిన వరద

కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రధానమైన మేడిగడ్డకు వరద క్రమంగా తగ్గుతోంది. ఆదివారం 4.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. 85 గేట్లను ఎత్తి దీన్నంతటినీ దిగువకు పంపిస్తున్నారు. బ్యారేజీ వద్ద గోదావరి 5.50 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. అన్నారంలోకి 8,147, శ్రీరాంసాగర్‌లోకి 20 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.730 టీఎంసీల మేర నీళ్లు ఉన్నాయి. 20,643 క్యూసెక్కుల వరద వస్తోంది. పెద్దపల్లి జిల్లా నంది పంప్‌హౌస్, కరీంనగర్ జిల్లా గాయత్రి పంప్‌హౌస్ నుంచి 12,600 క్యూసెక్కులను మధ్య మానేరుకు తరలిస్తున్నారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి తగ్గుముఖం పట్టింది.


శనివారం అర్ధరాత్రి 12 గంటలకు 53.9 అడుగులకు చేరిన నీటిమట్టం ఆదివారం ఉదయం 7.30 గంటలకు 52.9 అడుగులకు పడిపోవడంతో మూడో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. ఆదివారం రాత్రి 47 అడుగులకు పడిపోవడంతో రెండో ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించారు. సోమవారం నాటికి మరింత తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం అశోకనగర్ కొత్తకాలనీ, ఏఎంసీ కాలనీలు ఇంకా నడుం లోతు నీళ్లలోనే ఉన్నాయి. 106 కుటుంబాలకు చెందిన 343 మంది పునరావాస కేంద్రంలోనే ఉన్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం కరివారిగూడెం గ్రామానికి చెందిన పశువుల కాపరి రమావత్ వెంకటేశ్వర్లు (60) పెద్ద వాగులో పడి మృతిచెందాడు.

నిజామాబాద్, ఆదిలాబాద్‌ను వీడని ముసురు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను ముసురు వర్షాలు వీడడం లేదు. ఆదివారం సగటున 3.68 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలోనూ పది రోజూ వర్షం కురిసింది. కుమరంభీం ప్రాజెక్టు మూడు గేట్లను ఎత్తారు. 6 రోజుల పాటు నిలిపివేసిన ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని బొగత జలపాతం సందర్శనను పునరుద్ధరించారు.

# కోర్టు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం..

**- పాఠశాలను కాపాడాలని హైకోర్టుకు ప్రధానోపాధ్యాయుడి లేఖ**
**- సుమోటోగా కేసు నమోదు**
**- నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం**




హైదరాబాద్: ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడి లేఖ అధికారులను కదిలించింది. కొన్నాళ్లుగా సమస్య పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంతో చివరికి రాష్ట్ర హైకోర న్యాయమూర్తికి, గవర్నర్‌కు లేఖ రాస్తూ విన్నవించారు. స్పందించిన న్యాయమూర్తి లేఖను సుమోటోగా స్వీకరించి కౌంటర్‌ను దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించించారు. వివరాలిలా ఉన్నాయి.తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడలోని వీరమణి బిస్కెట్ కంపెనీ యాజమాన్యం పేద విద్యార్థుల చదువు కోసమని 1998లో 20 గుంటల భూమిని స్థానిక ప్రభుత్వ పాఠశాల(విద్యాశాఖ)కు బహుమతిగా ఇచ్చారు. అప్పటి అధికారులు, పాలకులు ఆ భూమిలో కొంతభాగంలో ప్రభుత్వ పాఠశాలను నిర్మించారు. నిధుల కొరతతో ప్రహరీని ఏర్పాటు చేయలేకపోయారు. ఈ భూమి విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో సుమారు రూ.12కోట్లకు చేరింది.

## కేసీఆర్-కేటీఆర్‌లపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దివంగత నేత జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జైపాల్‌రెడ్డి సేవలు కొనియాడారు. తాజా రాజకీయ పరిణామాలు, సంక్షేమ పథకాలు, రైతు రుణమాఫీల ప్రస్తావన కూడా తెచ్చారు. ఇదే వేదికగా బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

కేసీఆర్ కుటుంబానికే కష్టం..

కేసీఆర్ అసెంబ్లీకి రారని కేటీఆర్ అంటారని.. కానీ మరుసటి రోజు పొద్దున్నే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారన్న విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. వారిద్దరి మధ్య సయోధ్య లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జనం కష్టాల పాలయ్యారని మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లు అంటున్నారు.. కానీ నిజానికి కేసీఆర్ కుటుంబమే కష్టాల పాలయిందని చెప్పుకొచ్చారు. ఎన్నికలలో ఇచ్చిన ఆరు గారెంటీలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. రుణ మాఫీ చేస్తామని చెప్పానని అలాగే రుణ మాఫీ చేశామని తెలిపారు. జూలై 31 లోపు లక్షన్నర రుణ మాఫీ చేస్తామని అన్నారు. ఆగస్టు 12లోపు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తామంతా కలిసి తిరిగి కార్యకర్తలను, నాయకులుగా గెలిపించే బాధ్యత తీసుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం ..

మరోవైపు.. దివంగత మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత జైపాల్‌రెడ్డి నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడే వ్యక్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలిపారు. జైపాల్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. జైపాల్‌రెడ్డి చిత్రపటానికి సీఎం నివాళులు అర్పించారు. ఓడినా, గెలిచినా జైపాల్‌రెడ్డి పార్టీని వీడలేదని ఉద్ఘాటించారు. ఆయన వల్లే పదవులకు గౌరవం వచ్చిందని వ్యాఖ్యానించారు. జైపాల్‌రెడ్డి విలువలు పాటించారు.. నేర్పించారని తెలిపారు.

కల్వకుర్తిని అభివృద్ధి చేస్తా..

జైపాల్‌రెడ్డి శిష్యులం, అనుచరులమని గర్వంగా చెప్పుకుంటారని అన్నారు. 2014లో జైపాల్‌రెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రకటించి ఉంటే.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉండేదని గుర్తుచేశారు. ఆయనకి పదవుల వల్ల గౌరవం రాలేదని, జైపాల్‌రెడ్డి వల్లే పదవులకు గౌరవం వచ్చిందని చెప్పారు. కల్వకుర్తిని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పానని వివరించారు. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆమనగల్లులో డిగ్రీ కాలేజ్ మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

నేను నల్లమల బిడ్డనే..

"నేను ఎంత ఎత్తుకు ఎదిగినా.. నల్లమల బిడ్డనే.. నా ఎదుగుదలకు దోహదం చేసిన కల్వకుర్తి, నల్లమలను ఎప్పటికీ మరచిపోలేను. జైపాల్ రెడ్డి గురించి మాట్లాడాలంటే చాలా ఆలోచించాలి.. వారి జీవితం.. సిద్ధాంతాలు చాలా ఆదర్శవంతం. జైపాల్ రెడ్డి అప్పటి స్పీకర్ మీరా కుమార్‌కు చెప్పి మూడ్ ఆఫ్ ది హౌస్‌తో తెలంగాణ ఏర్పాటు చేశారు. అప్పట్లో రాష్ట్రానికి ఎవరు సీఎం అవుతారో చెప్పనందున 2014లో కాంగ్రెస్ ఓడిపోయింది. అప్పట్లో సీఎంగా జైపాల్ రెడ్డి పేరును ప్రకటించి ఉంటే తప్పక గెలిచేది. కానీ ఇప్పుడు కల్వకుర్తి మనిషిని సీఎంగా నేను వచ్చాను" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ.

పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమితులయ్యారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా నియమితులయ్యారు. లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యకు మణిపూర్ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ నియమితులయ్యారు. త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన ఆయనతే ప్రస్తుత ఇంచార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ స్థానంలో రానున్నారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ 1957 ఆగస్టు 15న జన్మించారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. 2018-23 మధ్య ఉప ముఖ్యమంత్రిగా, త్రిపుర బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

## కల్వకుర్తి అభివృద్ధికి రూ.309 కోట్లు : సీఎం రేవంత్



నాగర్‌కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి రూ.309 కోట్లు ప్రకటించారు. తాను చదువుకున్న తాండ్ర పాఠశాలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రూ.50 లక్షలు అడిగినట్లు పేర్కొన్న సీఎం రేవంత్ రెడ్డి.. రూ.5 కోట్లు ఇచ్చి ఆ పాఠశాలను అభివృద్ధి చేపిస్తా అని హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కొట్ర చౌరస్తాలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం కల్వకుర్తిలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు.

ఈ నెలాఖరులోపు రూ.1.5 లక్షల రుణమాఫీ

తాను ఆగస్ట్ 2 నుండి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నానని తెలిపారు. విదేశీ పర్యటన ముగించుకుని వచ్చాక.. ఆగస్ట్ నెలలోనే హామీ ఇచ్చినట్లుగా రూ.2 లక్షల వరకు రైతుల రుణమాఫీ చేస్తామని కల్వకుర్తి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు.

# అధికారం పోయి మతి భ్రమించి పిచ్చి పిచ్చి మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

-ప్రజా ఆమోదం పొందిన రాష్ట్ర బడ్జెట్ ను ఓరువలేకపోతున్న కేటీఆర్
-చేనేత కార్మికుల ఆత్మహత్యలు అసెంబ్లీలో కేటీఆర్ ఎందుకు మాట్లాడలే..
-దారా దత్తం చేసిన ప్రభుత్వ భూముల బండారాన్ని బయటపెడతాం
-విలేకరుల సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి ఫైర్



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 28 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆమోదం పొందిందని దీన్ని చూసి ఓర్వలేక కేటీఆర్ బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం శివనగర్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో చిత్తుగా ఓడిపోవడంతో అధికారం పోయిందని బాధను ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి ఏం మాట్లాడుతున్నారో తెలియక గత తొమ్మిది నర సంవత్సరములలో చేసిన అవినీతి అక్రమాలు బయటపడుతున్న తరుణంలో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం కమిషన్ల పాలసీ అని మా కాంగ్రెస్ పార్టీది ప్రజా పాలసీ అని అందుకే సంపన్న వర్గాల ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన కెసిఆర్ అసెంబ్లీకి ఒకేసారి వచ్చారని చేసిన అవినీతి కుంభకోణాలు బయటపడడంతో అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నాయకులంతా కాళేశ్వరం ప్రాజెక్టుకు విహారయాత్రకు వెళ్లినట్టు ఉందని అయినా కాంగ్రెస్ కు ఇంగిత జ్ఞానం ఉన్నది కాబట్టి మేము అడ్డుకోలేదని గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును చూడడానికి వెళితే ప్రతిపక్షాలను అడ్డుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును 38,500 కోట్లతో ప్రారంభించిందని గత ప్రభుత్వం కమీషన్ల కొరకు కాళేశ్వరం ప్రాజెక్టును రెట్టింపు వ్యయం రీ డిజైన్ చేశారని విమర్శించారు. కెసిఆర్ ఇంజనీర్ల సూచనలను సలహాలను పట్టించుకోకుండా ఉంటేద్దు పోకడతో మొత్తం తానై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి కూల్చారని మండిపడ్డారు. చేనేత కార్మికుల గురించి అసెంబ్లీలో కేటీఆర్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, దారా దత్తం చేసిన ప్రభుత్వ భూముల బండారాలన్నీ బయట పెడతామని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి సహకరించి సూచనలు సలహాలు ఇవ్వాలని కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీపై పిచ్చి పిచ్చి వాగుడు వాగుతే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నర్సయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, ఆడెపు చంద్రకళ, మడుపు శ్రీదేవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, చేనేత సెల్ అధ్యక్షుడు గోనె ఎల్లప్ప, కార్యదర్శి పిట్టల దేవరాజ్, పిట్టల శ్రీకాంత్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ నిరుద్యోగులకు పొంగులేటి శీనన్న కానుక..

గ్రూప్ 2,3, ఎస్.ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ..
రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్...

**ఖమ్మం/తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్)**
కూసుమంచి :పాలేరు నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న గ్రామీణ నిరుద్యోగులకు తెలంగాణ రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేయూతను అందించేందుకు ముందుకు వచ్చారు. రాష్ట్రంలో పోటీపరీక్షలకు అత్యున్నత శిక్షణా సంస్థ రైట్ ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరగనున్న గ్రూప్2,3 పరీక్షలతో పాటు రాబోయే పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి పొంగులేటి శీనన్న నిరుద్యోగ కానుక పేరిట ఉచిత కోచింగ్ క్యాంప్ ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన గోడపత్రికను కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మంత్రి విడుదల చేశారు. పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులంతా.. ఈ శిక్షణా శిబిరాన్ని ఉపయోగించుకొని తమ కలల ఉద్యోగాన్ని సాధించేందుకు కృషిచేయాలని పొంగులేటి ఆకాంక్షించారు. గతంలో కూడా తాను ఎంపీగా ఉన్న సమయంలో రైట్ ఛాయిస్ అకాడమీ కిరణ్ సహకారంతో ఏర్పాటు చేసిన కోచింగ్ క్యాంప్ లో వందలాదిమంది ఉద్యోగాలు సాధించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి ఫ్యాకల్టీల సహకారంతో పోటీ పరీక్షల శిక్షణతో పాటు, మాక్ టెస్టులు, ఉచిత స్టడీ మెటీరియల్ ను ఈ శిక్షణా శిబిరంలో అందించనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజవకర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న వారంతా.. ఆగస్ట్ 9లోపు అభ్యర్థి పేరు, గ్రామం, మండలం వివరాలను 8985096699 ఫోన్ నెంబర్ కు వాట్సప్ లో పంపాలని మెండెం కిరణ్ కోరారు. వేలకు వేలు ఫీజులు కట్టి కోచింగ్ తీసుకోలేని గ్రామీణ విద్యార్థుల కోసం మంత్రి పొంగులేటి ఉచిత శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోనే.. నిరుద్యోగుల కోసం ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్న మొదటి ప్రజాప్రతినిధి పొంగులేటి శీనన్న కావడం విశేషం.




# పులకరించి నారి లా..

పొలానికి వచ్చి మంత్రి పొంగులేటి పలకరించడంతో
ఆనందం వ్యక్తం చేసిన మహిళా కూలీలు..



**ఖమ్మం/ తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్)**
కూసుమంచి: "ఏం అక్కా ఎలా ఉన్నారు. ఓ.. చెల్లే.. పనులు ఎలా జరుగుతున్నాయి. ఏం రకం విత్తనాలు వేశారు.." అంటూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలా మహిళా కూలీలను ఆత్మీయంగా పలకరించి.. ఆనందింపజేశారు. ఆదివారం తురకగూడెం పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా రోడ్డు వెంట ఓ పొలంలో నాటు వేస్తున్న కూలీలను చూసి .. తన వాహనాన్ని ఆపుజేయించారు. వారి వద్దకు వెళ్లి.. యోగ క్షేమాలు తెలుసుకున్నారు. మహిళా రైతు అర్వపల్లి పద్మ, ఇతర మహిళా కూలీలతో మాట్లాడి.. స్థానికంగా సాగు వివరాలను ఆరా తీశారు. పిల్లలు ఏం చదువుతున్నారు.. అంతా బాగే కదా.. అంటూ ఆప్యాయంగా మాట్లాడారు. దీంతో వారంతా కరచలనాలు చేసి.. శీనన్నా.. అంతా బాగున్నాం అన్న.. చాలా సంతోషం అన్నా అంటూ.. ఆనందంతో ఆ నారీమణులు పులకరించారు.

# ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎంపీ సురేష్ శేట్కర్ చేతుల మీదుగా సిఎంఆర్ఎ ఫ్ చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 28/అక్షరం న్యూస్:**
–ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆదివారం స్థానిక ఎమ్మె ల్యే మదన్ మోహన్ జహీరాబాద్ ఎంపీ సురేష్ శేట్కర్ తో కలిసి నియోజకవర్గ లబ్ధి దారులకు సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపి ణీ చేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ 8 మండలాలకు చెందిన 113 మంది ల బ్ధిదారులకు 50 లక్షల విలువ గల చెక్కు లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీ సురేష్ శేట్కర్ మాట్లాడుతూ తన గెలువు కోసం నిరంతరం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తె లిపారుఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల తర పున పార్లమెంటులో గళం విప్పి నియోజక వర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇ చ్చారు అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహ న్ మాట్లాడుతూఎంపీగా గెలిచిన తర్వాత మొదటి సారి ఎల్లారెడ్డి నియోజకవర్గనికి వచ్చిన సురేష్ శేట్కర్ కు ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఎంపీ నిధులతో కూడా ఎల్లారెడ్డి అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యానాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి తుమ్మల...





**ఖమ్మం/ తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్)**
జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి 6 వందల పడకల ఆస్పత్రిగా ఏర్పాట్లు చేయనున్నట్లు, ప్రస్తుతం 450 పడకలే ఉన్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం కలియతిరిగి పరిశీలించారు. ఆసుపత్రి లోపల, ఆవరణ అంతయు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయకులతో మర్యాదగా మెలగాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారని, ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో అవుట్ పేషంట్, ఇన్ పేషంట్, అందిస్తున్న సౌకర్యాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. మాతా శిశు కేంద్రం ఎదురుగా డ్రైనేజి వ్యవస్థను సరిదిద్దాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరును పరిశీలించారు. వారంలో పారిశుద్ధ్యం పూర్తిగా మెరుగుపర్చాలని, ఆసుపత్రి లోపల, ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశించారు. వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్టు, కోట్లాది నిధులతో ఆసుపత్రుల్లో అన్నిరకాల సౌకర్యాలు కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.




# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

-స్నేహితుడు మరణించటంతో ఆర్థిక సహాయం చేసిన అప్పటి విద్యార్థులు



**చొప్పదండి/ కరీంనగర్,జులై 28 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి మండల లోని భూపాలపట్నం గ్రామంలో నివసిస్తున్న పులి అంజయ్య అనారోగ్యం తో సౌదీ లో చనిపోగా ఇక్కడికి తీసుకు వచ్చి దహన సంస్కారాలు చేసినారు.అతనితొ పాటుగా కలసి చుదువుకున్న పూర్వ విద్యార్థులైన చిన్న నాటి స్నేహితులు 53,580 రూపాయిలు జమ చేసి వారి కుటుంబ సబ్యులకు ఇచ్చినారు.ఈ యొక్క కార్యక్రమం లో మునిగాల సుధాకర్ గౌడ్, మిత్ర బృందం ఆరెల్లి చంద్ర శేఖర్ గౌడ్,పచ్చునూరి తిరుపతి,మునిగాల రవీందర్,తాటిపెల్లి శివ,మాచర్ల ఆశీర్వాదం,సామల తిరుపతి,దేవసాని మార్కండేయ,శాఖల్ల నరేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండల ఆరోగ్య కేంద్రానికి సుస్థి చేసింది...




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జూలై 28 / అక్షరం న్యూస్ :-
మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానా అత్యంత ప్రమాదకరమైన స్థితిలోఉన్నది.మండల పరిధిలోని అనేక రోగులకు నిత్యం ఉచిత వైద్య సహాయం అందించే వైద్యశాల నేడు చిన్నపాటి వర్షాలకే కురుస్తున్నదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారంలో ఉన్నజిల్లా,రాష్ట్ర నాయకుల జన్మదిన వేడుకలకు హడావుడిగారోగులకు రొట్టె,పళ్ళు పంపిణీ చేసే ప్రజా ప్రతినిధులు ఒక్కసారి తల ఎత్తి వైద్యశాల స్లాబ్ ఎలా ఉందో చూస్తే పరిస్థితి వేరేలా ఉంటుందని, దమ్మపేట మండలానికి చెప్పుకోవడానికి ఘన చరిత్ర ఉంది తప్ప ఆచరణలో ఏమీ కనిపించడం లేదని సామాన్య ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యశాల పరిస్థితి ఇలా ఉంటే, వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య పరిస్థితులను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ధైర్యంగా చూపించుకునే పరిస్థితి ఉంటుందా అని, వైద్యాధికారి, సిబ్బంది అందుబాటులో ఉండి అన్నివేళలా వైద్య సేవలు అందిస్తు వర్షాకాలం కావడంతో వైద్యశాల స్లాబ్ నుంచి కురవడం పట్ల స్థానిక ప్రజలు కించత్ జంగుతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు కల్పించుకొని దమ్మపేట మండల ఆరోగ్య కేంద్రాన్ని చక్కద్దిద లని మండల ప్రజలు కోరుకుంటున్నారు.



# గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో ఈసీసీఈ డే ప్రోగ్రాం



**చొప్పదండి/ కరీంనగర్,జులై 28 (అక్షరం న్యూస్ )**
చొప్పదండి పట్టణం లోని గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రం లో శనివారం రోజున ఈసీసీఈ డే ప్రోగ్రాం (ఎర్లీ చైల్డ్ ఉడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ ) ను నిర్వహించారు.దీనిద్వారా నెలరోజుల పాటు పిల్లలకి నేర్పించి తల్లిదండ్రులకి చెప్పాల్సి ఉంటుంది.ఈ ఈసీసీఈ డే లో శిశువుల అనగా ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకి విద్యా, సంరక్షణ గూర్చి తల్లులకి వివరించారు.
ఈ కార్యక్రమం లో వార్డు ఆఫీసర్ దర్శమ్ సింగ్,అంగన్వాడీ టీచర్ దేవమణి , అంగన్వాడీ ఆయా లక్ష్మి ఆశా కార్యకర్త, తల్లులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 28(అక్షరం న్యూస్):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని ముల్కనూరులో బిజెపి మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ముందుగా బిజెపి జెండాను ఆవిష్కరించి, భరతమాత చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించిందని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఏక కాలంలో చేస్తానని మరిచిందన్నారు. భీమదేవరపల్లి మండలంలోని గ్రామాల్లో మాజీ సర్పంచుల బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, సర్పంచుల బిల్లుల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊస కోయిల కిషన్, శ్రీరామోజు శ్రీనివాస్, సదానందం, రవీందర్, కవిత, సదానందం, ప్రతాప్, సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ కంటి హాస్పటల్లో ఘనంగా కాపా జన్మదిన వేడుకలు...

మూడు లక్షల రూపాయలు తో పలు సేవా కార్యక్రమాలు ...






ఖమ్మం/ వైరా జూలై 28 (అక్షరంన్యూస్)

వైరా లోని స్థానిక లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి నందు గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేకులను కాపా గోపాలరావు వైరాలయన్స్ క్లబ్బుగ్రేట్ విజన్ క్లబ్ సభ్యులతో కలిసి కట్
చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరావు అధ్యక్షతన సేవ కార్యక్రమాలు నిర్వహించారు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ లయన్స్ క్లబ్ సభ్యుల మధ్య నిరుపేద విద్యార్థులకు రాయితీతో రెండు లాప్టాప్ లు నిరుపేదలకు నిత్య అవసర వస్తువులు కిట్లు పదిమంది నిరుపేద కూరగాయల వ్యాపారులకు పది తోపుడు బండ్లను పంపిణీ చేశారు. 15 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలకు సాయం చేసినప్పుడే మానవ జన్మకు సార్ధకతని పేదలు ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని అన్నారు. సమాజంలో మనతో పాటు ఇతర వర్గాల ప్రజల కూడా సుఖ సంతోషాలతో ఉండాలని వారికి కావలసిన సహాయ సహకారాలు అందించినప్పుడే మానవ జన్మకు సార్ధకత ఉంటుందని అన్నారు. అనాథలకు సాయం చేయాలనుకుంటే సహృదయంతో ముందుకు రావాలని ఆయన కోరారు. పుట్టినరోజు సందర్భంగా మూడు లక్షల రూపాయలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన వైరా లయన్స్ క్లబ్ లను మురళీకృష్ణ అభినందించారు వైరా లోని రెండు లయన్స్ క్లబ్బులు కూడా సేవ మార్గంలో నడుస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నాయని అన్నారు. వైరా కంటి హాస్పటల్ ద్వారా కొన్ని లక్షల రూపాయలతో ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో చెట్లను మురళీకృష్ణ నాటారు.

ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ కోశాధికారులు అబ్బూరి రమేష్ మరికంటి రాంగోపాల్ ఉయ్యూరు రామకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్లు వుంద్రు వరలక్ష్మి పెనుగొండ ఉపేందర్ రావ్ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్ రావు రీజియన్ సెక్రెటరీ పాయల్ నాగేశ్వరరావు వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పి ఆర్ ఓ ఏపూరి రాజారావు క్లబ్ ల సభ్యులు పులికృష్ణార్జునరావు నాళ్ల నాగేశ్వరరావు చెరుకూరి శ్రీనివాసరావు మచ్చ రామారావు మిట్టపల్లి నాగి సూర్యదేవర శ్రీధర్ వీరారెడ్డి చింతోజు నాగేశ్వరరావు సీత హనుమాయమ్మ నూకల ప్రసాద్ రావు నూకల శ్రీనివాసరావు షేక్ లాల్ అహ్మద్ పిచ్చిరెడ్డి గజ్జల కృష్ణమూర్తి గంగవరపు కిషన్ రాయి కొల్లా రాంబాబు ఎనమద్ది శ్రీనివాసరావు మరికంటి శివ కొమ్మినేని అశోక్ ఉంద్రు అజయ్ జస్వంత్ వై బుచ్చి రామారావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడిగా అన్నారపు వెంకటేశ్వర్లు ,కార్యదర్శిగా ఇట్టి వెంకట్రావు

-ఏఐటీయూసీ పట్టణ, మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
-పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలి
-పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి....
- పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలి....



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.28/ అక్షరం న్యూస్

ఏఐటీయూసీ పాల్వంచ పట్టణ, మండల నూతన కమిటీని స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన 2వ మహాసభలలో పట్టణ అధ్యక్షుడిగా అన్నారపు వెంకటేశ్వర్లు కార్యదర్శిగా ఇట్టి వెంకట్రావు లను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కోరే కృష్ణ, నరహరి నాగేశ్వరరావు, శెట్టి చేరాలు, వైఎస్ గిరి, ఎస్ ఏ. రెహమాన్, వెంకటమణి, చంచల్పురి శీను, సహాయ కార్యదర్శిగా కాసర్ల రామారావు, వై వెంకట్రామయ్య జకరయ్య, శివరామకృష్ణ ప్రభావతి అల్లికాంతయ్య యు రాము తో పాటుగా 22 మంది కౌన్సిల్ సభ్యులు 11 మంది కార్యవర్గ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు లు మాట్లాడుతూ పాల్వంచ కేంద్రంగా ఎరువుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని, పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో అనేక కర్మగారాలు ఉన్నందున స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పాల్వంచ కేంద్రంగా ఆటోనగర్ ను ఏర్పాటు చేయాలని 21 తీర్మానాలు మహాసభల్లో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పాలకుల అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై, సంఘటిత సంగటిత కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

## గుడుంబా స్థావరాల పై ఉక్కు పాదం మోపుతం : ఎస్ . ఐ కుష కుమార్

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జూలై 28 (అక్షరం న్యూస్)




కొత్త గూడ మండలం లోని గుడుంబా స్థావరాలు ,క్రయ విక్రయాలపై ఉక్కు పాదం మోపుతామని కొత్తగూడ ఎస్. ఐ కుశ కుమార్ తెలిపారు .ఆదివారం రోజున కొత్త గూడ గ్రామం లో ఎస్.ఐ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు .ఈ సమవేశం లో ఎస్ .ఐ మాట్లడుతూ కొత్తగూడ మండలం లో ఏదో ఒకచోట బెల్లం ,గుడుంబా , అక్రమ వ్యాపారాలకు సంబధించి నవి పట్టుబడుతున్నాయని ,పోలీసులు ఎన్ని కేసులు నమోదు చేసిన ఈ దందాలు మాత్రం రోజురోజుకు పెరుగుతున్నాయని ,దీనితో అక్రమ వ్యాపారాలు చేస్తున్నవారి పై ప్రివెంటివ్ డిటెన్షన్(పీడీ )యాక్ట్ కింద సమన్లు జారీ చేస్తామని ,జిల్లా ను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు అందరూ సహకరించాలని ,నల్ల బెల్లం రవాణాను చాలా వరకు నివారించామని ,అక్రమ వ్యాపారాలకు పాల్పడితే ఎవరిని కుడా వదిలిపెట్టబోమని ,ఈ విషయం పై నిఘా పెంచి గుడుంబా వ్యాపారాన్ని మానుకోవాలని హెచ్చరించారు .ఈ స్పెషల్ డ్రైవ్ లో 15 లీటర్ల గుడుంబా స్వాధీనపర్చుకున్నట్లు ఎస్. ఐ కుశ కుమార్ తెలిపారు .

## ముత్యాల పోచమ్మ అమ్మవారికి పట్టు వ స్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వ హించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 28/అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బోనాల సందర్భంగా ఆదివారంముత్యాలపోచమ్మ ఆలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మో హన్ రావు జహీరాబాద్ ఎంపీ సురేష్ శె ట్కార్ తో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించా రు అనంతరం ప్రతి సంవత్సరం అమ్మవారి కి, సమర్పించే ఫలహారం బండి కార్యక్రమం లో పాల్గొన్నారు.తన స్వగృహం నుండి ప ట్టణ వీధుల గుండ, కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహ న్ రావు తో పాటు మాజీ ఛైర్మెన్ కుడుము ల సత్యం సొసైటీ వైస్ చైర్మన్ మత్తా మాల ప్రశాంత్ గౌడ్ , మండల, పట్టణ అధ్యక్షులు, వినోద్ గౌడ్, కురుమ సాయిబాబాలు ఊ రేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో యువతి, యువకులు. డీజే సౌండ్ లో నృ త్యాలు,చేస్తూ ఆనందాలలో మునిగి తేలు తూ ముందుకు సాగారు ఎల్లారెడ్డి పట్టణం లో ప్రత్యేక వేషధారణతో కళాకారులు విచి త్ర వేషధారణలతో అడుతు ముందుకు సాగారు.పోతరాజులుకొరడాలు జులిపిస్తు నృత్యలు చేశారు అమ్మవారికి పట్టణ మ హిళలు బోనాలతో నృత్యాలు చేస్తూ అమ్మ వారికి పలు రకాలుగా కీర్తిస్తూ ముందుకు కదులుతూ వుండగ వారితో పాటు ఎమ్మె ల్యే మదన్మోహన్ రావు చేతులు ఊపుతూ డిజ్ సౌండ్,తో ప్రజలతో మమేకమైన నృ త్యాలు చేస్తూ యువకులను వుత్తేజ పరి చారు, స్థానిక డైలీ మార్కెట్ నుండి గాంధీ చౌక్ మీదుగా ముత్యాల పోచమ్మ ఆలయా నికి చేరుకున్నారు.ఆయన వెంట నియోజ కవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మోడల్ స్కూల్ హాస్టల్ లో ఓసి ఉమెన్ వాచ్మెన్ కొరకు దరఖాస్తు చేసుకోగలరు



ఓదెల/ పెద్దపల్లి జులై 28(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో వాచ్మెన్ పోస్టుకు ఓసి మహిళా వాచ్మెన్ అప్లై చేసుకోవాలని అప్లై చేసుకునే వారు పదవ తరగతి పాసై ఉండాలని వయసు 18 సంవత్సరాలు నిండిన మహిళా అభ్యర్థులు అయి ఉండాలని దరఖాస్తు తేదీ 29 . 07 .24 నుండి 03 .08.24 వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు ఇట్టి పోస్టులకు ఓదెల మండలంలో నివసిస్తున్న ఓసి మహిళా అయి ఉండాలి అని అన్నారు దరఖాస్తు చేసుకునేవారు బయోడేటా ఫారం తో పాటు ఆధర్ కులం నివాసం ధృవీకరణ పత్రలతో పాటు పదవ తరగతి సర్టిఫికెట్ స్టడీ సర్టిఫికెట్ జతచేసి కస్తూరిబా ప్రిన్సిపల్ ఆఫీస్ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు దరఖాస్తు సమర్పించాలనిగమనికఏదైనా వాచ్మెన్ మహిళ పోస్టుకు గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీ నుండి ట్రైనింగ్ పొంది అనుభవం కలవారు అయి ఉండాలని అన్నారు విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

## మాదాపూర్ డివిజన్లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న..ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ.





శేరిలింగంపల్లి జూలై 28 అక్షరం ప్రతినిధి

. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి , సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్ నగర్, సాయి నగర్ లో గల అమ్మవారి దేవాలయంలలో జరిగిన బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్, రాంచందర్, సంతోష్ లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మూకుమ్మడి దాడిలో మృతి చెందిన విష్ణు మృతదేహానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు

-విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని
-ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు మృతి భాదకరం సిపిఐ జిల్లా కార్యదర్శి : ఎస్. కె. సాబీర్ పాషా



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.28 /అక్షరం న్యూస్

ఇంటర్ విద్యార్థుల మూకుమ్మడి దాడిలో మృతి చెందిన డిగ్రీ విద్యార్థి అల్లూరి విష్ణు మృతదేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం ఆదివారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని అడిగి వివరాలు తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. విష్ణు మృతికి కారణమైన వారిని చట్ట ప్రకారం శిక్షించాలని పోలీసు అధికారులను కోరారు. ఎంతో భవిష్యత్ ఉన్న విష్ణు మృతి భాదకరమని, కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్ రావు, దార శ్రీనివాస్, వైఎస్ గిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్మా అజిత్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండాల సృజన, ప్రారిపర్తి రాజు, ఎస్.కె. లాల్ పాషా, జిలానీ, అశోక్ తదితరులు ఉన్నారు.

## శాఖాంబరిదేవి అలంకరణలో దర్శనమిచ్చిన పెద్దమ్మతల్లి

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జులై.28/ అక్షరం న్యూస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ప్రతి సంవత్సరం "ఆషాడమాసం"లో అమ్మవారిని శాఖాంభరిదేవిగా అలంకరించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం అమ్మవారిని పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, దాతలు సమర్పించిన వివిధ రకాల కూరగాయలు, పండ్లతో శాఖాంబరిదేవి రూపంలో అలంకరించారు. అమ్మవారు ఆదివారం పూర్తిగా "శ్రీ శాఖాంబరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారినే కాకుండా - దేవాలయమును వివిధ రకాల కూరగాయలు, పండ్లతో మరియు పూల మాలలతో చేసి అలంకరించడం వలన దేవాలయం శోభాయమానంగా కనిపించడం భక్తులు అహ్లాదం చెందినారు. ఉదయం నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని తరించారు. ఆదివారం సెలవు దినం సందర్భంగా జిల్లా నలుమూలాల నుండే కాక ఇతర జిల్లాల నుండి అదేవిధంగా భద్రాచలం వెళ్లే భక్తులు కూడా రావడం వలన దేవాలయం కిటకిటలాడినది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు, బోనాలు, వాహనపూజలు చేయించుకుని, తలనీలాలు సమర్పించుకున్నారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసర క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను సిబ్బంది పర్యవేక్షించారు.

## విద్యుత్ శాఖ - పొలం బాట

ఖమ్మం జూలై 28 (అక్షరంన్యూస్)

మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో విద్యుత్ శాఖ - పొలంబాట కార్యక్రమాన్ని సీఎండీ ఆదేశాల మేరకు, రైతుల సమక్షంలో ఆదివారం నిర్వహించారు. సుమారుగా 30 మంది రైతు సోదరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

"విద్యుత్ శాఖ - పొలం బాట" ముఖ్య ఉద్దేశాన్ని ఎస్ఇ వివరిస్తూ 1) వంగిన స్తంభాలను సరి చేయడం 2)విరిగిన లేదా ప్రమాదకరంగా ఉన్న స్తంభాలు మార్చడం 3)కిందకు వేలాడుతూ ప్రమాదకంగా ఉన్న లూజు లైన్ ను సరి చేయడం మొదలగునవి చేస్తామని, అలాగే రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని, రైతులు భద్రత సూత్రాలను, విద్యుత్ పొదుపు పాటించాలని కోరారు. ముఖ్యంగా, రైతులు తమ మోటార్స్ దగ్గర, తగిన కెపాసిటీ కలిగిన కెపాసిటర్స్ ను వాడాలని కోరుతు, ప్రయోగాత్మకంగా వారికి కెపాసిటరును మోటర్ దగ్గర అమర్చి చూపించి తగ్గిన కరెంటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు కెపాసిటర్లను అమర్చుకోవడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల స్థానిక మాజీ సర్పంచి, ఎంపీటీసీ, స్థానిక పత్రిక విలేకరులు, ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ శాఖా పనితీరు పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే రైతులు తమ సమస్యలను అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ. సురేందర్, డివిజనల్ ఇంజనీరు, టెక్నికల్ , వి.బాబురావు, ఏడిఈ ముదిగొండ
బి.బీంసింగ్, స్థానిక ఏఈ యం.శ్రీనివాస్ విద్యుత్ శాఖ సిబ్బంది రైతు సోదరులు పాల్గొన్నారు.



## విద్యుత్ అంతరాయాలు ప్రమాదాలు జరగకుండా చర్యలు

నిరంతర విద్యుత్ సరఫరా చేసే దిశగా అధికార యంత్రాంగం
సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం



పెద్దపల్లి టౌన్ జూలై 28 అక్షరం న్యూస్

వర్షాలు విస్తారంగా కురుస్తుండటం వలన వినియోగదారులకు ఎక్కడ అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందిస్తున్నందుకు అధికారులను సిబ్బందిని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అభినందించారని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు. సమస్యలు ఉన్న చోట విద్యుత్ సిబ్బంది తక్షణమే స్పందించి విద్యుత్సరఫరా యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించడంలో వారి సేవలు శ్లాఘనీయమని ఎస్ఈ అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండలని కోరారు ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో గడచిన మూడు నెలల్లో దెబ్బతిన్న 532 విద్యుత్ స్థంబాలను 214 వంగిన విద్యుత్ స్థంబాలు 19 తుప్పు పట్టిన స్థంబాలను వదులుగ ఉన్న 12 కిలోమీటర్ల లైన్లు 58 స్టే వైర్లు మార్చామని ఇట్టి కార్యక్రమంలో కొంతమంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యుత్ శాఖకు సహకారం అందిస్తున్నారని, ఇకపై ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ వ్యవస్థను పటిష్ట పరచి విద్యుత్ అంతరాయాలు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు ఇదే పనిలో భాగంగా విద్యుత్ నెట్వర్క్ లో ప్రమాద భరింతంగా ఉన్న వాటిని ముందస్తుగానే గుర్తించి సమయానుసారంగా వాటిని సరిచేసి ఆస్తి నష్టం ప్రాణనష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాము అని అన్నారు భారీ వర్షాల్లో రేయింబవళ్లు అధికారులు, సిబ్బంది ఆహర్నిశలు నిబద్ధత తో పనిచేస్తూ వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నమని తెలిపారు.

## డప్పు వాయిద్యాలతో ముత్యాల పోచమ్మ బోనాలు



పెద్దపల్లి టౌన్ జులై 28 అక్షరం న్యూస్

ముత్యాల పోచమ్మ వాడ భక్తులందరి సమక్షంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు జరుపుకోవడం జరిగింది ప్రతీసంవత్సరం ఆషాడ మాసం సందర్భంగా చివరి ఆదివారం అమ్మవారికి బోనాలు సమర్పించడం ముత్యాల పోచమ్మ వాడ భక్తుల ఆనవాయితీ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈరోజు మొక్కులు చెల్లించుకోవడం మరియు బోనాలు సమర్పించారు కులమతాలకు అతీతంగా వాడలో నివసించే ప్రతి ఒక్కరూ అమ్మవారికి బోనాలు సమర్పించుకొన్న భక్తులు చెల్లించడం జరిగింది ముత్యాల పోచమ్మ నుండి భక్తులందరూ బయలుదేరి పోచమ్మ వాడ నుండి మెయిన్ రోడ్ జండా చౌరస్తా మీదుగా బాణాసంచాలు కాల్చుకుంటూ పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరు లిసుఖసంతోషాలతోలి ఉండాలని ఉండాలని,సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అందరు సుఖ సంతోషాలతో ఉండా లని అందరి ఆరోగ్యం చల్లగా కాపాడాలని , పెద్దపెల్లి లో జరిగే వాణిజ్య వ్యాపార సంస్థలు బాగుండాలని ముత్యాల పోచమ్మ తల్లికి

మొక్కు లు చెల్లించడం జరిగింది . కార్యక్రమం లో ముత్యాల పోచమ్మ వాడ భక్తుల సమక్షంలో రంగ రంగ వైభవంగా ఎంతో ఘనంగా జరిగింది.


## అమ్మవారి దయతో అందరూ బాగుండాలి...



అందులో మనమందరము ఉండాలి...
మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి...
అక్షరంన్యూస్, జవహర్ నగర్:

మహంకాళి అమ్మవారి దయతో జవహర్ నగర్ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు.జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాజీ నగర్ లోని మహంకాళి అమ్మవారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ జవహర్ నగర్ లోని ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని, దినదినా అభివృద్ధిగా ఎదుగుతూ ముందుకు సాగాలని, జవహర్ నగర్ సమస్యలు లేని ప్రాంతంగా ముందుకు సాగుతూ, రానున్న రోజుల్లో పెద్ద పట్టణంగా ఎదిగి అభివృద్ధి చెందాలని అమ్మవారిని కోరుకున్నట్టు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, కార్పొరేటర్ మేక లలితా యాదవ్, నాయకులు కోటేష్ గౌడ్, బండకింది ప్రసాద్ గౌడ్, కృష్ణ గౌడ్, శిల్పి సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కట్టమ్మ మైసమ్మ దేవాలయంలో కొలిపాక శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



పెద్దపల్లి టౌన్ జూలై 28 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణ శివారులోని ఎల్లమ్మ చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ వద్ద గల శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయం ఆషాడ మాసం బోనాల కార్యక్రమంలో పాల్గొన్న 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు మైసమ్మ తల్లి ఆశీస్సులు పెద్దపల్లి పట్టణ ప్రజలందరిపై ఉండాలని కోరారు ఈ సందర్భంగా 18 వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది

## కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలి

సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా యువజన అధ్యక్షుడు జక్కే విష్ణువర్ధన్ గౌడ్



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, జూలై 28 అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపు పెంచాలని సర్దార్ సర్వాయి పాపన్న జిల్లా యువజన అధ్యక్షుడు జక్కే విష్ణువర్ధన్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో గీత కార్మికుల సంక్షేమానికి కేవలం 68 కోట్లు, నీరా కు 25 కోట్లు మాత్రమే కేటాయించారని. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం అవిష్కరణ సభలో గీత కార్మికులందరికీ ఉచితంగా సేఫ్టీ మోకులు ఇస్తామని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది సభ్యత్వం కలిగి ఉన్న వారిలో లక్ష మందికి ఇచ్చినా 90 కోట్లు అవసరం పడతాయని. నక్లెస్ రోడ్ లో ఉన్న నీరా కేఫ్ కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి మరియు దీనిని అన్ని జిల్లాలకు విస్తరించడానికి కనీసం 100 కోట్లు బడ్జెట్ కావాలన్నారు. రుణాలు తదితర సంక్షేమం కోసం తగిన బడ్జెట్ కేటాయించాలని. ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచి. చెట్ల పెంపకానికి భూమి, కల్లు కు మార్కెట్, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు 5000 కోట్లు కేటాయించాలని గత అనేక సంవత్సరాలుగా కల్లుగీత కార్మిక సంఘం గౌడ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయన్నారు.ఈ ప్రభుత్వమైనా కనీసం 500 కోట్లు కేటాయిస్తుందని ఆశతో ఎదురు చూస్తే నిరాశ మిగిలిందన్నారు.

## బోనమెత్తిన చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి టౌన్ జులై 28 అక్షరం న్యూస్



పెద్దపల్లి పట్టణంలోని 12వ వార్డు సాగర్ రోడ్డు మున్నూరు కాపు ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ప్రజలందరూ అమ్మవారి దయతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని రైతులందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ సరేశ్ బాబు మరియు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు

## హుస్సేన్ మియా వాగును సందర్శించిన.. మాజీ సర్పంచ్ మాదాసి సతీష్

కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, జూలై 28 అక్షరం న్యూస్:



గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు హుస్సేన్ మియా వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ మండలంలోని హుస్సేన్ మియా వాగు దగ్గరికి వెళ్లి ఆదివారం సందర్శించడం జరిగింది. అలాగే రైతులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి వాగు ఉద్రుతంగా ప్రవహిస్తుండడంతో రైతులందరూ వాగు దాటి వెళ్లకూడదని అదే విధంగా వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాలు కోతకు గురి కావడం వలన వాటిని పరిశీలించడం జరిగింది

## మానవత్వం చాటుకున్న... మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్.

... మృతుని కుటుంబానికి చేయూత



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, జూలై 28 అక్షరం న్యూస్:

మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తాండ్ర నరేష్ తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించినందున . ఆదివారం మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, అటికం శంకరయ్య, దాసరి నరేందర్, రావి సదానందం, ఓరుగంటి కొమురయ్య, తాండ్ర సురేష్, తాండ్ర గోవర్ధన్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా సుఖంగా జీవించాలి



గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి జూలై 28 అక్షరం ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి, నేతాజీ నగర్, నల్లగండ్ల, టీఎన్జీవోస్ కాలనీ, జీపీఆర్ఏ క్వార్టర్స్ ఖాజాగూడ, రాయదుర్గం, బీహెచ్ఈఎల్ లలో బోనాల పండుగ సందర్భంగా వివిధ బస్తీలు, కాలనీ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరికి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఆషాడ, శ్రావణ మాసాల్లో బోనాల పండుగను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తితో నిర్వహిస్తారని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఒక ప్రతీక. అమ్మవారి దీవెనల కోసం బోనమెత్తే ప్రతి ఆడబిడ్డ హిందూ సంస్కృతికి నిజమైన వారసురాలు. అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి అన్ని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ రాష్ట్ర, జిల్లా, సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు , మహిళ నాయకులు, మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాలనీ అసోషషన్ సభులు, ఆయా దేవాలయ కమిటీ సభ్యులు,భక్తులు, అభిమానిల, కాలనీ వాసులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి.

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి జూలై 28 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఎంఐజి ఫేస్ – 1 ఎల్లమ్మ దేవాలయం, ఆదర్శ్ నగర్ రేణుక ఎల్లమ్మ, తారానగర్ తుల్జ భవాని, వేముకుంట, రాజీవ్ గృహ కల్ప, పాపిరెడ్డి బీరప్ప టెంపుల్, సున్నపోల బస్తీ, వడ్డెర బస్తీలో పలు ఆలయాల్లో బోనాల పండుగను పురస్కరించుకుని నిర్వాహకుల, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి మొక్కును చెల్లించుకున్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ తో కలిసి తారనగర్ లోని శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన కార్పొరేటర్. దప్పుచప్పుళ్ల మధ్య పోతరాజుల విన్యాసాలు, పూనకంతో శివ సత్తుల నృత్యాలతో ఊరేగింపుగా వచ్చి మరీ క్యూలో నిల్చొని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి, బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తూ సహకరిస్తుందన్నారు. బోనాల పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నారు, అందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ లు, సీనియర్ నాయకులు, మిరియాల రాఘవ రావు, రామ్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ఆయా ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనం

కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.



శేరిలింగంపల్లి జూలై 28 అక్షరం ప్రతినిధి మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఆషాడమాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర నగర్, పోచమ్మ బస్తీ, రామకృష్ణ నగర్, హనుమాన్ నగరలోని అమ్మవారి దేవాలయలలో స్థానిక డివిజన్ కార్పొరేటర్. రోజా రంగారావు, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి, కల్పన ఏకాంత్ గౌడ్, నియోజకవర్గ నాయకులు, డివిజన్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్.

# ఈ-పిఎఫ్, ఈఎస్ఐ అడిగినందుకు ఉద్యోగం నుంచి తొలగించారు

ఆధార్ ఆపరేటర్ ఆవేదన



రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూలై 28 అక్షరం న్యూస్:

ఈ-పిఎఫ్, ఈఎస్ఐ, జీతం అడిగినందుకు ఉద్యోగం నుంచి తొలగించారని సెంటినరీ కాలనీ కి చెందిన ఆధార్ ఆపరేటర్ బాలసాని దేవరాజ్ గౌడ్ ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. సెంటినరీ కాలనీ ఎస్ బి ఐ బ్యాంకు లో హైదరాబాద్ కి చెందిన బ్లూత్రి ఐటి సొల్యూషన్స్ సంస్థ ద్వారా ఆధార్ అప్డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసానని తెలిపారు. 28-ఆగస్టు 2018 నుండి30 నవంబర్ 2023 వరకు ఇక్కడ పని చేస్తుండగా తొలగించారని అన్నారు. తనకు రావాల్సిన అదనపు జీతం, ఈ-పిఎఫ్, ఈఎస్ఐ ల గురించి అడిగినందుకు తొలగించారని ఈ విషయం పై కరీంగర్ లేబర్ డిపార్ట్మెంట్ కి చెందిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కి ఫిర్యాదు చేసానని తెలిపారు. అదే విధంగా 08 ఏప్రిల్ 2024 న ఆర్ టి ఐ/010/2023-24 ప్రకారం ఎస్ బి ఐ బ్యాంకు లో వివరాలు తీసుకోగా రూ.18 వేలు జీతం చెల్లిస్తున్నట్లు ఉందన్నారు. ఈ జీతం లో అనేక పెనాల్టీ లు వేసి నష్టం చేసారని తెలిపారు. దీనికి తోడు హైదరాబాద్ లో కూకట్ పల్లి ఈ-పిఎఫ్ కార్యాలయంలో 19 జులై 2024 న అధికారులకు పిర్యాదు చేసానని తెలిపారు. 19 జూన్ 2024 న హైదరాబాద్ లోని రాష్ట్ర కార్మిక శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎస్ బి ఐ బ్యాంకు కార్పొరేట్ కార్యాలయం కు ఎన్ని మెయిల్స్ చేసిన వారు స్పందించలేదని, బ్లూత్రి ఐటి సొల్యూషన్స్ సంస్థ వారికి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించలేదని తెలిపారు. గత ఆరు నెలలు గా ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోపోవడం తో తనకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని కోరారు.

## బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం



రామగిరి, (పెద్దపల్లి జిల్లా) జులై 28 అక్షరం న్యూస్:

మండలంలోని గుండారం గ్రామంలో ఉద్యోగులుగా విధులు నిర్వహించి బదిలీ పై వెళ్లిన పంచాయతీ కార్యదర్శి గర్రెపల్లి నరేష్, ప్రభుత్వ ప్రాతమికొన్నత పాఠశాల ఉపాధ్యాయులు పి. స్వరూప, మల్లయ్య, సతీష్ ఉపాధ్యాయులకు ఆదివారం ఆ గ్రామ ప్రజలు శ్రీలక్ష్మి గార్డెన్ లో ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. వారికి తమ గ్రామ ప్రజల తరుపున జ్ఞాపికాలతో పాటు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆరిపోద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్లు ఆకుల ఓదెలు, ఆకుల గట్టయ్య, పిడుగు నర్సయ్య, మాజీ ఉప సర్పంచ్ రాచకొండ చంద్రమౌళి, సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

బి వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 28(అక్షరం న్యూస్) మండలం లోని ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గంగారం పిహెచ్ సి వైద్యాధికారి ప్రత్యూష సూచించారు మండలం లోని ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తాం అన్నారు అనంతరం రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ ఇస్తాం ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు

## అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి...

పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలి...



విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25శాతం సిట్లు ఇవ్వాలి...


జర్నలిస్ట్ దుర్గం మురళి నేత...

మహబూబాబాద్ జిల్లా /గంగారం/జులై 28/(అక్షరం న్యూస్) గంగారం మండలం లోని

విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం పేద వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సీట్లు ఇవ్వాలని జర్నలిస్ట్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2009 విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రయివేట్ విద్యాసంస్థ వంద మందిలో 25మంది పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాల్సిందేనని అన్నారు. జర్నలిస్టులలో మెజారిటీగా పేద వర్గాల వారే ఉన్నారన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జి. ఓ జారీ చేసి వెంటనే అమలు చేయాలనీ కోరారు. జర్నలిస్టులు ఎలాంటి జీత భత్యాలు లేకుండా సమాజహితమే లక్ష్యంగా అనేక కష్టానష్టాలను ఓర్చుకొని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమస్య సాధనకు వారధిగా పని చేస్తూ నిస్వార్ధంగా తమ వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నారని, జర్నలిస్టుల పిల్లలకు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత విద్య, వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఊర పోచమ్మ గుడి లో ప్రత్యేక పూజలు

కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి జూలై 28 అక్షరం ప్రతినిధి బోనాల పండుగ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ రాయదుర్గం లోని ఊర పోచమ్మ గుడి లో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. ఈ కార్యక్రమంలో అప్పల కృష్ణ యాదవ్, నరిగేల ప్రభాకర్, సడాల నరేందర్, నీలం నరేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొదురుపాక రౌండ్ ఆఫ్ బోర్డ్ సుందరి కరణ చేయాలి...!

ఎమండల సిపిఎం పార్టీ శాఖ డిమాండ్.




రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 28 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొదురుపాక గ్రామం నందు మూడు కూడలి చౌరస్తా యందు రౌండ్ ఆఫ్ బోర్డ్, గత ప్రభుత్వం రౌండ్ అప్ బోర్డ్ నిర్మాణం పూర్తిస్థాయిలో సుందరీకరణ చేయకపోవడం వల్ల మధ్యలోనే వదిలేసి చేతులు దులుపుకున్నది. రౌండప్ బోర్డ్ పెద్దదిగా నిర్మాణం చేయడం వల్ల వేములవాడ నుంచి, కరీంనగర్ కు వెళ్లే పెద్ద రహదారి కాబట్టి వాహనదారులకు సరైన స్థితిలో నిర్మించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నది కాబట్టి కొదురుపాక రౌండ్ ఆఫ్ బోర్డ్ చౌరస్తాను. సుందరీకరణ చేసి భారీ వాహనాలకు ఇబ్బంది కలగకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది కాబట్టి యుద్ధ ప్రాతిపదికన ప్రజలకు ఆకట్టుకునే విధంగా ఆ చౌరస్తా ను పునర్మాణం పనులు చేపట్టాలని ఈ సందర్భంగా బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల సిపిఎం పార్టీ శాఖ కన్వీనర్ గురజాల శ్రీధర్, గ్రామస్తులు, ఎర్ర నాగరాజు, ఆవుల మల్లయ్య, నాగరాజు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం....!




మానవత్వం చాటుకున్న మన చారిటబుల్ ట్రస్ట్.

రాజన్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 28 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు:మునిగల రాజు కుమార్తె భార్గవి ఇంటర్మీడియట్ చదువుతుంది..తండ్రి లేని అనాథ బాలిక చదువుకోవడానికి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుందని మన చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి పలువురు తీసుకురాగా నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి చదువు కోవడానికి మన చారిటబుల్ 5,000 రూపాయల ఆర్థిక సహాయ అందించి మానవత్వం చాటుకుంది..ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులను ప్రోత్సహించడానికి క్రీడోత్సవాలు నిర్వహించాలి

### కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.కుమార్ గౌడ్

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 28: కబడ్డీ క్రీడాకారులను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కబడ్డీ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షుడు వై.కుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ వార్షికోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు జిల్లా, రాష్ట్ర స్థాం మలు కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహించడానికి క్రీడాభిమానులు ముందుకు రావాలని కోరారు. సమావేశంలో సారంగపాణి, మాల్లారెడ్డి, మోహన్ రావు, వెంకట రెడ్డి, అంజనేయులు, గట్టయ్య, సురేందర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కబడ్డీ అసోసియే స్టేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా పోగుల సారంగపాణి, అధ్యక్షుడిగా వై.కుమార్ గౌడ్, ఉపాధ్యక్ష లుగా మల్లారెడ్డి, రాజ్ కు మార్, మోహన్ రావు, రాజన్న యాదవ్, అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా టి.గట్టయ్య, కోశాధికారిగా ఇఉప్పలయ్య, కార్యదర్శులుగా వెంకటేశ్వర్లు, కుమార్, సందీప్, సురేష్, శ్రీకాంత్, మల్లేష్, సురేందర్, రమేష్ ఎ న్నికయ్యారు

## 2రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



వ్ా న ు వ ు కొ ం డ / భీమదేవరపల్లి/ జూలై 28(అక్షర న్యూస్):

ద్విచక్ర వాహనాన్ని పాల వ్యాన్ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన భీమర రమేష్ గౌతమి దంపతులు ఆదివారం హనుమకొండ కు బయలుదేరారు. మండలంలోని ముల్కనూర్, వంగర క్రాస్ సమీపంలోకి రాగానే పాల వ్యాన్ అతివేగంతో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిది. ఈ ఘటనలో రమేష్, గౌతమి, కుమారుడు హిమాన్ష లకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఎంజిఎం కు తరలించారు.

# జూలై 30 న రైతు రుణమాఫీ రెండవ విడత విడుదల....!

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.



ర ా జ న ్న సిరిసిల్ల/వేములవాడ, జులై - 28 (అక్షరం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ రెండవ విడత నిధులను ప్రభుత్వం జూలై 30న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జూలై 30న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రజా ప్రతినిధుల, రైతుల, అధికారుల సమక్షంలో రెండో విడత రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. రెండో విడత రుణమాఫీ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది సహకార శాఖ సిబ్బంది బ్యాంక్ సిబ్బంది పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో రుణమాఫీ లబ్ధిదారులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జర్నలిస్టులు నిత్య విద్యార్థులు

- త్వరలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు
- ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తాం
- ప్రెస్ అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) జులై 28 : జర్నలిస్టులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త విషయాలను తెలుసుకోవాలని తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వెళుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యూజే - ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, కోశాధికారి ఓరుగంటి సంతోష్ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు ర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు త్వరలోనే శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేమిడి ఉపేందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పార్నంది వెంకటస్వామి, ఇంగె మాధవరావు ,సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశురాములు, బొల్లు ఎల్లారెడ్డి, కొత్తపల్లి కిరణ్ కుమార్, వంగ శ్రీకాంత్ రెడ్డి, కాసాని ఉపేందర్, ఉల్లెంగుల మణికుమార్, లక్ష్మణ్ కుమార్, సందెన రమేష్, బండి శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలంచి నరేందర్, రానా ప్రతాప్ ,శ్రీకాంత్ గౌడ్ పబ్బా వేణు ,బిట్ల మధు, తౌటి గణేష్,సద్దనపు,ఉపేందర్, భాస్కర్ ,తిప్పారపు ఉపేందర్, జైపాల్ రెడ్డి, మణి,ఆశిష్ కుమార్, కుడికందుల కృష్ణ, ఎజాజ్, సాగర్ ,మంగ శంకర్ ,సుప్రీం, పవన్,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసిగా పైడి సేవలు అమోఘం.. జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ ప్రశంస...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ జులై 28 / అక్షరం న్యూస్:-

దమ్ము పేట మండలంలో జడ్పిటిసిగా పైడి వెంకటేశ్వరరావు సేవలు వర్ణనాతీతమని జడ్పీ చైర్మన్ చంద్రశేఖర్ అన్నారు. నేడు ఆయనపదవీ విరమణ పొందడం కొంత బాధాకరమైనా, రాజకీయ చరిత్రలో అత్యంత కీలక పాత్ర పోషించే నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండటం ఎంతో ఆనందకరమని ఆయన అన్నారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో మండలంలోని అందరి జడ్పిటిసిలు పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్ దమ్మపేట మండల జడ్పిటిసి పైడిని ప్రత్యేకంగా ప్రశంసించడం చాలా ఆనందకరమని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దమ్మపేట మండలంలోని కాగా అశ్వరావుపేట నియోజకవర్గం లోని పైడి అనే మాట ప్రతి నోటా ఉంటుందని, మండల ప్రజలే కాక ఎవరైనా సరే పైడన్నా అంటే, నేనున్నా అంటూ నిరుపేద ప్రజల సహాయ సౌకర్యాలకు ముందుండే వ్యక్తిగా ఆయన ప్రజల ప్రశంసలు పొందారు అనేది జగమెరిగిన సత్యం. మండలంలోని అంకంపాలెం లోని నిరుపేద రైతు అయినటువంటి పైడి ప్రజాసేవలలో తన వంతు సహాయం అందిస్తూ, ఈరోజు ఇంతటి ప్రజాభిమానాన్ని పొందారని, రానున్న రోజులలో అశ్వరావుపేట నియోజకవర్గం తరపున ఆయన ప్రాతినిధ్యం ఊహిస్తారని అభిమానులు కోరుకుంటున్నారు.

# పార్లమెంట్..నీతి ఆయోగ్‌ల ప్రతిష్ట పెరగాలి!

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

బడ్జెట్ సమావేశాల్లో కూడా అధికార పార్టీ తీరు మారడం లేదు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు నింపాదిగా, సమయోచితంగా, ప్రజలు మెచ్చుకునేలా సమాధానాలు ఇవ్వడంలో మంత్రులు విఫలం అవుతున్నారు. నీట్‌పై జరిగిన చర్చలో ఇది కనిపించింది. ఇకపోతే సమావేశాల సందర్భంగా నిత్యం సభలో ప్రధాని ఉండడం లేదు. సమస్యలను లేవనెత్తినప్పుడు లేచి సమాధానం ఇవ్వడం బాధ్యత. తెలంగాణకు బడ్జెట్ కేటాయింపుల విషయంలో ఆందోళన వ్యక్తం అవుతున్న వేళ కనీసంగా కేంద్రం బాధ్యతగా ఇంతవరకు సానుకూల సమాధానం ఇవ్వలేదు. నీతి ఆయోగ్ సమావేశాల్లో చర్చలు కూడా నిష్ఫలం అవుతున్నాయి. అక్కడ కేంద్ర రాష్ట్రాల సమస్యలపై చర్చించడం లేదు. తాజాగా శనివారం జరుగుతున్న నీతి ఆయోగ్ సమావేశానికి తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పంజాబ్, కేరళ, జార్ఖండ్ తదితర రాష్ట్రాల సిఎంలు దూరంగా ఉన్నారు. ఇది చాలా సీరియస్‌గా ఆలోచన చేయాల్సిన అవసరం కేంద్రంపై ఉంది. వారు లేకుంటే ఆయా రాష్ట్రాల ప్రాతినిధ్యం లేనట్లుగా గుర్తించి, వారిని పిలిచి మాట్లాడాలి. ఇకపోతే బిజెపియేత రాష్ట్రాల సిఎంలు లేవనెత్తే సమస్యలపై అధికార బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, కేంద్ర మంత్రులు ఎదురుదాడితో దాటవేయడం సరికాదు. బడ్జెట్‌లో లోటుపాట్లను గుర్తించి... ప్రధాని మోడీ కూడా ఎందుకు ఇలా జరిగిందో చూస్తానని చెప్పలేక పోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే నిధులు ఇవ్వకూడదా అన్నది చెప్పాలి. మీరిచ్చే నిధులు కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్నారా అన్నది చెప్పాలి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జిఎస్టీ తదితర సమస్యలపై ఎందుకు చర్చించరో చెప్పడం లేదు. విభజన సమస్యలపై విధివిధానాలు లేకుండా పదేళ్లు గడిపారు. భారతదేశం,ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. అయితే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. పార్లమెంటులో చర్చ అన్నది ప్రజలకు సంబంధించిన వ్యవహారం. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం,నిరంకుశత్వం ప్రబలి పోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యలపై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. గతంలో వాజపేయ్, అద్వానీ, పివి నసింహారావుల హయాంలో కూడా సమస్యలపై చర్చ జరిగేది. వారు నిత్యం సమావేశాల్లో పాల్గొనే వారు. కానీ ప్రస్తుతం సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. నిరుద్యోగం, దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదు. ఏటా వరదలు వస్తున్నాయి. నీరంతా వృధాగా సముద్రంలో కలిసి పోతోంది. వరదల్లో ప్రజలు మునిగి పోతున్నారు. అయినా పట్టింపు లేదు. మోడీ పదేళ్ల అధికారంలో ఈ సమస్యలపై ఏనాడూ చర్చించ లేదు. సమస్యలను సమస్యగా చూడడం మానేశారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ప్రధాని ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉంటుందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. పార్లమెంట్‌ను నడిపించేం దుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి.. సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. వారిచ్చే సూచనలను పరిగణన లోకి తీసుకోవాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభల కు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేసిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యల పై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజా సమస్యలు పార్లమెంట్ దాకా రావు. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేం దుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేం దుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. ఎందుకంటే నిరుద్యోగం వారికి కనపడడం లేదు. ధరల పెరుగుదల వారి లెక్కలోకి రావడం లేదు. వరదలు, ప్రజల బాధలు వారి లెక్కల్లో లేవోమో. ఇలాంటి పరిస్థితులను అధిగమించి కొత్త సంప్రదాయాలను నెల కొల్పాలి. భారత పార్లమెంట్ ప్రతిష్టను ఇనుమడింప చేయాలి. నీతి ఆయోగ్ ప్రతిష్టను కూడా పెంచేలా చేయాలి.

# నిరంకుశ పాలనతో రాష్ట్రాలు కుదేలు



ప్రజాగ్రహంలో కొట్టుకుపోయిన నేతలు

### ఆత్మవిమర్శతో పాలన చేస్తేనే అభివృద్ధి

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

అధికారం శాశ్వతమని ఏ రాజకీయ పార్టీ అయినా అనుకుంటే పొరపాటు. వివిధ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు,రాజకీయ క్రమశిక్షణ కూడా పాటించకుంటే మట్టికరచి పోతాయని గతంలో అనేక సందర్భాల్లో చూశాం. ఇటీవలి ఎన్నికల్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరిగింది. నిరంకుశంగా పాలించి, అప్పులను మిగిల్చిన నేతల్లో పాశ్చాత్తాపం కానరావడం లేదు. వీరి పాలన దేశానికి ఓ హెచ్చరిక కావాలి. ప్రజలు క్షేత్రంగా చేసుకుని పాలన చేయాలి.

ప్రజాగ్రహంలో ఎన్టీఆర్ లాంటి వారు కూడా కొట్టుకు పోయారు. ఎపిలో జగన్ ప్రభుత్వం విపక్షాలను అణచివేయడం, కేసులు పెట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు యమూల్యం చెల్లించుకుంది. తాను పుట్టి పెరిగిన పార్టీలను అణగ దొక్కడంలో కెసిఆర్ ఎలాంటి వెనకడుగు వేయలేదని రాష్ట్ర రాజకీయాలను చూస్తే అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్, టిడిపిలు తెలంగాణలో ఉనికి లేకుండా పోవాలని కెసిఆర్ వేసిన ఎత్తుగడలు

ఫలించలేదు. ఇప్పుడు ఆయనకే ఉనికిలేకుండా పోయింది. ఇక తెలంగాణలో తొలుత తెలుగుదేశం పార్టీని, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీని కోలుకోకుండా దెబ్బతీసిన కేసీఆర్, ఇప్పుడు ఇంతటి విపత్కర ఎదుర్కోవాల్సి వస్తుందిన ఊహించి ఉండక పోవచ్చు. విపక్షాలు పుంజుకోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఓ రకంగా అది కెసిఆర్ వైఫల్యంగానే చూడాలి. ప్రజల్లో నిరసనలు నివురుగప్పితే నాయకుడనేవాడు ఏ పార్టీలో అయినా పుట్టుకుని వస్తారని గమనించాలి. ఈ కారణంగా కేసీఆర్‌కు ప్రత్యామ్నాయం కావాలనుకున్న వారికి కాంగ్రెస్ పార్టీ కనిపించింది. రేవంత్ రెడ్డిని ప్రత్యమ్నాయ నేతగా చూసి ఎన్నుకున్నారు. అయినా కెసిఆర్ ఆయన కుటుంబ పార్టీలో మార్పు కానరావడం లేదు. ఎపిలో కూడా అరాచక పాలన సాగించిన జగన్ ఇప్పుడు టిడిపి ప్రభుత్వం అరాచకం చేస్తోందని గగ్గోలు పెడుతున్నారు.



ప్రజలు ఓటుతో పక్కకు తప్పించడంతో కళ్లు బైర్లు కమ్మాయి. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు జగన్ పలవరిస్తున్నారు. బెంగాల్లో కమ్యూని స్టులు ఇదే ధోరణిలో 30ఏళ్లపాటు రాజ్యమేలారు. తమకు తిరుగు లేదన్న ధోరణిలో వారు ప్రజల ఆశలను, ఆకాంక్షలను పట్టించు కోలేదు. తమ నిరంకుశ పాలనకు ప్రజాస్వామ్యం, అభివృద్ధి ముసుగేసారు. కానీ అక్కడా మమతా బెనర్జీ లాంటి వారు పుట్టుకుని వచ్చారు. కమ్యూనిస్టులను కూకటి వేళ్లతో పెకిలించారు. అయితే ఆమె కూడా అదే ధోరణిలో నిరంకుశ పాలన సాగించడంతో ఇప్పుడు మమతా బెనర్జీ పునాదులు కూడా కదులు తున్నాయి. కర్నాటకలో బిజెపి పాలనలను ఈసడించుకున్న ప్రజలు అక్కడ కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోడీకి ప్రజలు గట్టి దెబ్బనే కొట్టారు. గతంలో 320 సీట్ల వరకు సంపాదించిన బిజెపి 240 సీట్లకు పరిమితం అయ్యింది. ఎన్‌డిఎ మిత్రపక్షాల ఊతకర్రతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. అప్పుల కుప్ప చేసి పథకాలను ప్రకటించి ప్రజలను ఓట్ల రూపంలో మలచుకోవడంలో అధికార పార్టీ నేతలు ఆరితేరారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. ఈ అప్పులు ఇప్పుడు తీర్చే శక్తి కూడా రాష్ట్రాలకు లేకుండా పోతున్నది. అందుకే ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి. కెసిఆర్ లేదా జగన్ తన ఇష్టం వచ్చినట్లుగా ముందుకు సాగుతూ ప్రజలను విశ్వాసంలోకి తీసుకోకుండా, కేవలం తన సొంత నిర్ణయాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేసి దివాళా తీయించారు. వరదలు వస్తే గట్టిగా వారి పక్షాన నిలబడి ఆదుకునే ప్రయత్నాలు సాగడం లేదు. అన్నింటికీ మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నాలు మంచిది కాదు. ప్రజల్లో గూడు కట్టుకుంటున్న అసంతృప్తిని పసిగట్టడంలో ఇద్దరు నేతలు విఫలమవుతున్నారు. బిఆర్‌ఎస్ పార్టీలో ప్రజాస్వామ్యాన్ని మచ్చుకు కూడా కనిపించకుండా అంతా తామే అన్నట్టుగా కెసిఆర్, కెటిఆర్ వ్యవహారాలు నడిపారు. ప్రగతిభవన్ ఛాయలకు ఎవరు రాకుండా చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలకు కూడా పర్మిషన్ ఉండాల్సిందే. అధికారం అంతా ఒక కుటుంబం వద్దనే కేంద్రీకృతమై ఉందన్న ఆరోపణలనిఉ నిర్లక్ష్యం చేశారు. పెరిగాయి. క్షేత్రస్థాయిలో ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా మీడియాను దూరం పెట్టారు. కేసీఆర్, జగగన్‌లు చిన్నపాటి విమర్శలను కూడా స్వీకరించలేని స్థితికి చేరుకున్నారు. ఫలితంగా ప్రజల మనోభావాలను తెలియ జేయడానికి పార్టీలో కూడా ఎవరూ సాహసించలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఇది గమనించి వారినే దూరం పెట్టారు. ప్రజాస్వామ్యంలో నిరంకుశ విధానాలను ఎవరు అవలంబించినా పతనం తప్పదని రుజువు చేశారు. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాల్లో ఉచిత హామీలను పక్కన పెట్టి పాలన సాగించాలి. ఓట

## ఊట్ల గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండగ

ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామ ప్రజలు

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

జిన్నారం మండలం ఊట్ల గ్రామంలో గ్రామదేవతల నల్ల పోచమ్మ ముత్యాలమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రతి ఏడాది వచ్చే ఆషాడ మాస బోనాలు ఉత్సవాలు ఊట్ల లో అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది ఈ నేపథ్యంలో ఆదివారం రోజున గ్రామ దేవతలకు కల్లు సాకలతో పట్టు వస్త్రాలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు మరియు గ్రామ ప్రజలు నిర్వహించారు. బోనాన్ని ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం ఎంతో విశేషంగా ఉందని ప్రజలు పేర్కొన్నారు, బోనాల ఉత్సవాల సందర్భంగా గ్రామదేవతలకు నల్ల పోచమ్మ తల్లి ముత్యాలమ్మలకు పసుపు కుంకుమలు చీర సారెలు భోజన నైవేద్యాలతో మొక్కులు చెల్లించారని గ్రామంలో ప్రతి ఏటా బోనాల ఉత్సవాలు ఎంతో విశేషంగా ఆకట్టుకుంటున్నాయని గ్రామంలోని పండుగ వాతావరణం ఎల్లవేళలా పశు పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వైస్ ఎంపీపీ గంగు రమేష్ ,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు మత్స్య శాఖ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ మాజీ సర్పంచ్ జింకల శివరాజ్, మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల ప్రతాపరెడ్డి,మాజీ సర్పంచ్ జింకల రవీందర్, మాజీ సర్పంచ్ గోవిందరాజు, మాజీ గుడి చైర్మన్ పట్లోళ్ల జాంగి రెడ్డీ, ప్రస్తుత గుడి చైర్మన్ యాదగిరి,వర్డ్ మెంబెర్ పట్లోళ్ల మహేందర్ రెడ్డి, మీసాల కృష్ణ ,బోగురు సత్యనారాయణ, కర్రే నాగరాజు, విరబోయిన, సాయికుమార్, కప్పెర మహేష్, జింకల మధు,వార్డ్ మెంబర్ బోగురు లక్ష్మణ్, వార్డ్ మెంబర్ దొమ్మ సురేష్,పూజారి పెద్ద శ్రీను, పూజారి, న%శీ%ధ కుమార్, నిరుడి సాయి కుమార్, బోగురు నరేష్, కొరివి భాస్కర్, కర్రే రామకృష్ణ, దొమ్మ అక్షయ్, నిరుడి ప్రశాంత్ సంఘాల యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్




వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

## ఢిల్లీ వరదల్లో తెలంగాణ విద్యార్థిని సోని మృతి..

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిగ్భ్రాంతి

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

ఢిల్లీలో రాజేంద్రనగర్ లోని ఓ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా(%ణవశ్రీష్ట్రఱ టశ్రీశీశీ ఎం%) సికింద్రాబాద్‌కు చెందిన తానియా సోని(%ఖుఅఖు ాశీఅఱ%) అనే(25) ఏళ్ల యువతి మృతిచెందిన ఘటనపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి(%ఖఱంష్త్రుఅ తీవఎఎఎ%) దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.తానియా సోని తండ్రి విజయ్ కుమార్‌ను కిషన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భౌతికకాయం వీలైనంత త్వరగా కుటుంబసభ్యులకు అప్పగించేందుకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలియజేశారు.ఢిల్లీ పోలీసులు, ఇతర అధికారులతో మాట్లాడి పెండింగ్‌లో ఉన్న అన్ని ఫార్మాలిటీస్‌ను త్వరగా పూర్తిచేయడంలో చొరవ తీసుకోవాలని ఢిల్లీలోని తన కార్యాలయ సిబ్బందిని కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా, ఢిల్లీలో గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఏకధాటిగా కురుస్తున్న వానలతో ఢిల్లీ ప్రజలు అతలా కుత లం అవుతున్నారు. అయితే భారీ వర్షాలకు ఢిల్లీ రాజేంద్రనగర్‌లోని రావ్ ఐఎఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు చేరింది. బేస్మెంట్‌లోని లైబ్రరీలో ముగ్గురు విద్యార్థులు చదువుకుంటుండగా ఒక్కసారిగా నీరు ముంచెత్తింది. దీంతో ఎటూ వెళ్లలేని స్థితిలో విద్యార్థులు తానియా సోని (25), శ్రేయా యాదవ్ (25), నెవిన్ డాల్విన్ (28) నీట మునిగి మృతిచెందారు. రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను బయటకు తీశారు. మరికొంతమంది విద్యార్థులను సురక్షితంగా కాపాడారు. దీనిపై 24గంటల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ మంత్రి అతిశీ రాష్ట్ర సీఎస్‌కు ఆదేశాలు జారీ చేశారు.

# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం




హైదరాబాద్, జూలై 28 ((అక్షరంన్యూస్)

వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు 'ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల



హైదరాబాద్, జూలై 28 ( (అక్షరంన్యూస్)

మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

## యానిమల్‌ను వీడని విమర్శలు

- **క్షమించాలి...మరోమారు ఇలాంటివి చేయనన్నా**
- **నటుడు రణ్‌బీర్ కపూర్ స్పందన**

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్)

'యానిమల్' విడుదలై చాలా రోజులైనప్పటికీ సినీ ప్రముఖులు ఇంకా విమర్శలు చేస్తున్నారు. తీవ్ర హింస, పలు సన్నివేశాల్లో స్త్రీని తక్కువగా చూపించడం ఏం బాగోలేదని ఇటీవల జావేద్ అక్తర్ మరోసారి అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే తన చిత్రానికి వస్తోన్న నెగెటివిటీపై రణ్‌బీర్ కపూర్ తొలిసారి స్పందించారు. ఇది విడుదలయ్యాక.. తాను ఇలాంటి చిత్రంలో నటించడం




తమకు ఏమాత్రం నచ్చలేదని పలువురు సినీ ప్రముఖులు చెప్పారన్నారు. ప్రేక్షకులకు వినోదాన్ని అందించడం కోసమే ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. కాకపోతే అది తప్పుగా అర్థమైంది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో సోషల్ మీడియా నెగెటివిటీని ఎక్కువగా వ్యాప్తి చేస్తుంది.

కొంతమంది వ్యక్తులు మాట్లాడుకోవడానికి ఏదో ఒక అంశం కావాలి. అందుకే వాళ్లు ఇదొక స్త్రీ ద్వేషపూరిత చిత్రమని కామెంట్స్ చేశారు. అది నిజం కాదు. అయినప్పటికీ ప్రజల్లోకి ఆ భావన వెళ్లిపోయింది. ఇది విడుదలయ్యాక చాలామందిని కలిశా. ఇందులో నటించకుండా ఉండాల్సింది. నువ్వు యాక్ట్ చేయడం మమ్మల్ని బాధించింది అని చెప్పారు. అలా చెప్పిన వారిలో చాలామంది పరిశ్రమకు చెందినవారే. 'క్షమించాలి. మరోసారి ఇలాంటి సినిమా చేయను' అని బదులిచ్చా . వారి అభిప్రాయాలతో ఏకీభవించను. ప్రస్తుతం గొడవలు పెట్టుకునే దశలో లేను. నా వర్క్ నచ్చలేదని చెబితే.. తదుపరి చిత్రానికి కష్టపడి వర్క్ చేస్తా అని చెబుతా అని రణ్‌బీర్ తెలిపారు. ఇప్పటివరకూ రొమాంటిక్, ప్రేమకథా చిత్రాల్లో నటించా. గుడ్‌బాయ్ రోల్స్ పోషించా. ఈ కథ విన్నప్పుడు భయపడ్డా. బోల్డ్, అడల్ట్ కంటెంట్ ఎక్కువగా ఉందనిపించింది. ప్రేక్షకులు అంగీకరిస్తారా? లేదా? అని టెన్షన్‌కు గురయ్యా. ఇది విడుదలయ్యాక బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడమే కాకుండా.. విశేష అభిమానాన్ని సొంతం చేసుకున్నానని తెలిపారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. రష్మిక కథానాయిక. త్రిప్తి డిమ్రి కీలక పాత్ర పోషించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు సీక్వెల్‌గా 'యానిమల్ పార్క్' రానుంది.

# చిత్రోదయం

# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రి




హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్)

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.

## బ్లడీ ఇష్క్..సాగతీత సినిమా

హైదరాబాద్, జూలై 28 (( (అక్షరంన్యూస్)

అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'బ్లడీ ఇష్క్'. ఓటీటీ 'డిస్నీహాట్‌స్టార్'లో ఈ మూవీ శుక్రవారం విడుదలైంది. థియేటర్లలో విడుదలే లక్ష్యంగా రూపొందినప్పటికీ కొన్ని సినిమాలు నేరుగా ఓటీటీలో రిలీజ్ కావడం గమనార్హం. ఆ జాబితాలోదే 'బ్లడీ ఇష్క్' చేరింది. అవికా గోర్, వర్ధన్ పూరి ప్రధాన పాత్రల్లో విక్రమ్ భట్ తెరకెక్కించిన చిత్రమిది.అనగనగా ఓ ఐలాండ్. అక్కడ ఇంద్రభవనం లాంటి ఇల్లు. ఆ ఇంట్లో రోమేశ్, నేహా దంపతులు (వర్ధన్ పూరి, అవికా గోర్) మాత్రమే ఉంటారు. భర్తతో ఉన్నప్పుడు ధైర్యంగానే ఉన్నా ఒంటరిగా ఉంటే మాత్రం నేహా భయపడిపోతుంటుంది. ఆ బంగ్లాలో ఏదో ఉందని అనుమానించే నేహాకు అందుకు తగ్గట్టే రాత్రి వేళ విచిత్రమైన శబ్దాలు వినిపిస్తుంటాయి. దీంతో, అదృశ్య శక్తి అదంతా చేస్తోందా? ఈ ఘటన వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తుంది. ఇదే విషయాన్ని తన భర్తకు చెప్పగా అతడు మెల్లగా టాపిక్‌ను డైవర్ట్ చేస్తుంటాడు. రోమేశ్ అసలు విషయాన్ని దాచిపెట్టడానికి కారణమేంటి? నేహా ఊహించినట్టు అక్కడ దెయ్యం ఉందా? రోమేశ్ తండ్రి (రాహుల్ దేవ్), ఆయనకు కాబోయే రెండో భార్య (జెన్నీఫర్ పిచినటో) చావుకు కారకులెవరు? రోమేశ్ ఫ్యామిలీ గురించి పూర్తిగా తెలుసుకున్న నేహా చివరకు ఏం చేసిందనేది చిత్ర కథ. ఎడిటింగ్ టేబుల్ వద్దే సినిమా ఫలితం తెలిసిపోతుంది' అంటుంటారు సినీ పండితులు. అలా 'బ్లడీ ఇష్క్' టీమ్ జాగ్రత్తపడి




స్ట్రెయిట్‌గా ఓటీటీలో రిలీజ్ చేసినట్టుంది. 'హారర్ థ్రిల్లర్' అంటూ ఈ సినిమాని ప్రచారం చేయడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే, మసిపూసి మారేడుకాయ చేసినట్టుగా అక్రమ సంబంధం చుట్టూ అల్లుకున్న కథను హారర్ కోణంలో చూపించారు. పెళ్లికి ముందు తన భర్త చేసిన తప్పిదం గురించి తెలిసిన భార్య ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది క్లుప్తంగా ఈ సినిమా కథాంశం. నేపథ్య సంగీతంతో కొంతమేరకు ఉత్కంఠ క్రియేట్ చేయగలిగారు. హీరోయిన్ ప్రాణాపాయ స్థితిలో ఉండే ఎంట్రీ సీన్ ఏం జరిగిందోనన్న ఆసక్తి రేకెత్తించినా తర్వాత 'ఇందులో ఏం లేదు' అనే సంగతి ప్రేక్షకుడి అర్థమైపోతుంది. హీరోయిన్ గతమేంటో చెప్పే క్రమంలో తరచూ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్ చూపించడంతో గందరగోళం నెలకొంది. తెరపై కనిపించేది తక్కువ పాత్రలే అయినా క్లారిటీ మిస్ అయింది. ఆ ఇంట్లో ఏదో ఉందని హీరోయిన్ అనడం.. హీరో మేనేజ్ చేయడం.. అతడు చెప్పింది తప్పని తెలుసుకున్న హీరోయిన్ ఫీలవడం.. ఈ సీక్వెన్స్‌తోనే ఫస్టాఫ్ పూర్తవుతుంది. అసలే సాగదీత అనుకుంటే మధ్యలో పాటలు ఇరికించి, ప్రేక్షకుడి సహనానికి పరీక్ష పెట్టారు. ఆ క్రమంలోనే రోమేశ్ తండ్రి, ఆయనకు కాబోయే రెండో భార్య ప్రస్తావన, లవ్– లస్ట్‌కు మధ్య తేడా ఏంటో దర్శక, రచయితలు తమదైన శైలిలో వివరించే ప్రయత్నం చేశారు. ప్రస్తుతానికి హిందీ ఆడియో మాత్రమే అందుబాటులో ఉంది.హారర్ టచ్ ఉన్న కథల్లో నటించడం అవికా గోర్‌కు కొత్తేమీ కాదు. 'రాజుగారి గది 3', '1920: హారర్స్ ఆఫ్ ది హార్ట్' వంటి సినిమాలతో థ్రిల్ పంచిన ఆమె ఇందులో నేహాగా మెప్పిస్తారు. వర్ధన్ పూరి యాక్టింగ్ ఓకే. స్క్రీన్ ప్రెజెన్స్ వీరికే ఎక్కువ. హీరో తండ్రిగా రాహుల్ దేవ్ అతిథిగా మెరిశారు. జెన్నీఫర్ పిచినటో గ్లామర్ పాత్రలో కనిపిస్తారు.

# క్రీడోదయం

# పీవీ సింధు ఒలింపిక్ చీరపై దుమారం



హైదరాబాద్, జూలై 28 ( ( ( (అక్షరంన్యూస్)

క్రీడా ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్నపారిస్ ఒలింపిక్స్ క్రీడలు శుక్రవారం (జులై 26) అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భారత స్టార్ షట్లర్, హైదరాబాదీ బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఫ్లాగ్ బేరర్‌గా అరుదైన గౌరవాన్ని సాధించింది. భారతీయ సంప్రదాయం ఒట్టిపడేలా తెలుపు రంగుపై త్రివర్ణ పతాకంలోని మరో రెండు వర్ణాలతో రూపొందించిన చీరను ధరించి ఆకట్టుకుందీ బ్యాడ్మింటన్ క్వీన్. అలాగే భారత పతాకాన్ని చేత పట్టుకుని భారత అథ్లెట్ల బృందానికి నాయకత్వం వహించింది. దీనికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుని మురిసిపోయింది సింధు. తన జీవితంలో ఇంత కన్నా గొప్ప గౌరవం మరేదీ లేదంటూ సంబరపడిపోయింది. ప్రస్తుతం సింధు ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా ఉంటాయి. ఇదిలా ఉంటే ఒలింపిక్స్ ప్రారంభోత్సవంలో సింధు ధరించిన చీరపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ప్రముఖ డిజైనర్ తరుణ్ తహిలియానీ డిజైన్ చేసిన ఈ దుస్తులు చాలా చీప్ గా ఉన్నాయంటూ బెంగళూరుకు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నందితా అయ్యర్ సంచలన కామెంట్స్ చేశారు. 'తరుణ్ తహిలియానీ.. మీరు డిజైన్ చేసిన ఈ వేడుకల యూనిఫామ్‌ల కన్నా మెరుగైన చీరలు రూ.200లకు ముంబయి వీధుల్లో నేను చూశాను. చౌకైన పాలిస్టర్, ఇకత్ ప్రింట్((!!!)తో దారుణంగా ఈ దుస్తులు దారుణంగా ఉన్నాయి. ఇందుకోసం ఇంటర్న్‌కి అవుట్‌సోర్స్ చేశారా? లేక ఆఖరి 3 నిమిషాల్లో హడావిడిగా డిజైన్ చేశారా? భారతదేశ సుసంపన్నమైన నేత సంస్కృతికి, చరిత్రకు ఇది ఘోరమైన అవమానం' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు నందితా అయ్యార్. అయితే తన వ్యాఖ్యలు ఈ డిజైనర్ దుస్తులను ధరించిన క్రీడాకారిణి పట్ల అగౌరవం కాదని కూడా ఆమె వివరణ ఇచ్చారు. కాగా ఒలింపిక్ ప్రారంభ వేడుకల కోసం ప్రఖ్యాత డిజైనర్ తరుణ్ తహిలియాని భారతీయ అథ్లెట్ల కోసం దుస్తులను రూపొందించారు. పురుష అథ్లెట్లు తెల్లటి కుర్తా , నారింజ , ఆకుపచ్చ నక్షీ వర్క్‌తో అలంకరించబడిన బూండీ జాకెట్ ధరించారు. ఈ జాకెట్లపై 'ఇండియా' ఇన్ స్రిప్ట్, ఒలింపిక్ లోగో ఉన్న పాకెట్స్ కూడా ఉన్నాయి. ఇక మహిళలకు మూడు రంగుల మేళవింపుతో చీర, జాకెట్టును డిజైన్ చేశారు. ఇప్పుడిదే దుస్తులపై విమర్శలు వస్తున్నాయ. నాసిరకం దుస్తులు అంటగట్టారంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# ఏ ఎమ్ సి చైర్మన్ పదవి ఎవరిని వరించునో?

## కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

చింతకానిమండల పరిధిలో జగన్నాధపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోలేటి సూర్యప్రకాష్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసింది ఆయన కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య ప్రకాష్ అన్న ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకర విషయం అని తెలిపారు అలాంటి మంచి నాయకున్ని గ్రామానికి గ్రామ ప్రజలకు చేసిన సేవలు మరవలేని అన్నారు అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు ఆయన ఇద్దరు కుమారులను అధర్య పడద్దని అమ్మనే జాగ్రత్తగా చూసుకోవాలని ఇద్దరు కుమార్లకు తెలిపారు ఏ అవసరం ఉన్న నేనున్నానంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ బోర్ర రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోటా రాంబాబు పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు చింతకాని సొసైటీ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి కిలారి మనోహర్ మందనపు శ్రీను కన్నెబోయిన సీతారామయ్య కోపురి రాధా తదితరులు పాల్గొన్నారు

## గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి- మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

గౌడ కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలిఅని మాజీ మంత్రి బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, జాతీయ అధ్యక్షులు నక్కా కృష్ణ హాజరై మాట్లాడుతూ. అన్ని వృత్తుల్లో కల్లా ప్రమాదకరమైన వృత్తి గౌడ వృత్తి అని అన్నారు. దాదాపు 300 ఫీట్ల ఎత్తులో చెట్లను ఎక్కి ప్రమాదకరంగా మరలా దిగడం అంటే ప్రాణాలతో సాహసం చేయడమే అని అన్నారు. గౌడ్ అన్నలు కేవలం ఒక చెట్టు మాత్రమే కాకుండా ప్రతిరోజు 30 40 చెట్లను ఎక్కుతూ కులవృత్తులు నిర్వహిస్తు_న్నారని తెలిపారు. గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తులకు 15% రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గౌడ కులస్తులకు 25% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలన్నారు. ట్యాంక్ బోర్డుపై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నక్క మహేందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దర్గా చిన్న పైల్వాన్ గౌడ్, మహిళా జాతీయ అధ్యక్షులు శైలజ గౌడ్, తెలంగాణ మహిళా అధ్యక్షులు మాధవి, జాతీయ కార్యదర్శి ముత్యాల బాలరాజ్, సతీష్ గౌడ్, లక్ష్మణ్, బుద్ధి లక్ష్మణ్, శ్రీకాంత్ గౌడ్ ,రామ్మోహన్ గౌడ్, వికాస్ నక్కా శ్రీకాంత్ పాల్గొన్నారు

## జోరుగా...హుషారుగా స్వామివారికి ప్రత్యేక పూజలు..!

వర్తక సంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు

మైసమ్మ, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

హుస్నాబాద్ నియోజకవర్గం లో వర్తక సంఘం ఆధ్వర్యంలో వర్తక సంఘం సభ్యులు ఆదివారం మండలంలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో ఉన్న కిష్ట స్వామి గుట్ట పైకి ఆదివారం వన భోజనాలకు వెళ్లి జోరుగా...హుషారుగా గడిపారు. శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో వర్తక సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఒకే రంగు చీర ధరించిన మహిళలు అక్కడే రోలుకూ పూజలు చేసి అషాడమాసం అవ్వడంతో ఆకు మైదాకును రోలులో దంచి మహిళలు అరచేతికి పెట్టుకున్నారు. భర్త భార్యకు గోరింటాకు పెడుతూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. అనంతరం డిజె సౌండ్ పెట్టుకొని జానపద గేయాలతో కోలాటమాడి.. కుర్చీ పరుగు పందెం వంటి ఆటలతో సంబురంగా గడిపారు. అంతకుముందు మైసమ్మ వద్ద వర్తక సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వర్ధక సంఘం అధ్యక్షుడు పేర్యాల రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆషాడమాసంలో ప్రతి సంవత్సరం వర్తక సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలకు వెళ్తామని ఆయన తెలిపారు. వర్షాలు సమృద్ధిగా పడి, పాడిపంటలు బాగా పండి రైతులందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వ్యాపారాలు సజావుగా సాగాలని శ్రీ వేణుగోపాలస్వామి మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యులు గోవిందు రవిచందర్, మంద రాజయ్య, గాజుల వెంకన్న, వడ్డేపల్లి దామోదర్, లక్ష్మణ్, శంకర్, గాదాసు రాజు, గాదాసు సురేందర్, గాదాసు నరేందర్, మధు, పోలవేని కుమారస్వామి, పెర్యాల మహేందర్ రావు, చేపూరి తిరుపతి, చిరంజీవి, అజయ్, వెంకటేష్, వంశీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, ప్రశాంత్, రమణాచారి, మల్లేశం, తదితరులున్నారు.







### చైర్మన్ పదవికి తీవ్ర పోటీ లిచైర్మన్ పదవి సీనియర్ నాయకులక జూనియర్ నాయకులక

### నిర్మల్.ఖానాపూర్‌మెట్రో ఉదయం ప్రతినిది

### కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన నాయకులక పార్టీ మారి వచ్చిన నాయకులక

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

తెలంగాణలో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రములోని ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని ఈసారి తెలంగాణ ప్రభుత్వం ఎస్సి సామాజిక వర్గానికి రిజర్వేషన్ ప్రకటించింది ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ పదవికి అనేకమంది అప్లికేషన్ చేసుకున్నారు దీంట్లో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన నాయకులు ఉన్నారు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన జూనియర్ నాయకులు కూడా ఉన్నారు వీరంతా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు అప్లికేషన్ చేసుకున్నారు దీంట్లో పదవి ఎవరికి వరించును అని ఎదురుచూస్తున్నారు ఎమ్మెల్యే ఎవరికీ పదవి ఇచ్చినో అని అర్థం కాకుండా ఉన్నారు చైర్మన్ పదవి పార్టీలో సీనియర్ నాయకులకు వరించునో లేదా జూనియర్ నాయకులకు వివరించునో అని పార్టీలో చర్చలు నడుస్తున్నట్టు ప్రచారం పార్టీలో పని చేసిన ఎస్సి నాయకులు నిత్యం ఎమ్మెల్యే ని కలుస్తూనే ఉంటునట్టున్నారు అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ పరిధిలోని నాలుగు మండలాల్లోని నాయకులు పోటీపడుతూ మా మండలానికి పదవి రావాలనే ధోరణిలో ఉన్నట్టు ప్రచారం కడెం మండలానికి చెందిన నాయకులు కడెం మండలానికే చైర్మన్ పదవి ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది లేదు ఆ ప్రచారం నిజం కాదని ఖానాపూర్ నాయకుల ధీమా ఉన్నట్టు తెలుస్తుంది ఎందుకనగా నియోజకవర్గ కేంద్రమైన ఖానాపూర్ ప్రాంతం వారికి చైర్మన్ పదవి ఇస్తే నిత్యం రైతులకు అందుబాటులో ఉండి ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసే అవకాశం ఉంటుంది అని ఖానాపూర్ నాయకులు ధీమాతో ఉన్నట్టు తెలుస్తుంది ఇదే కాకుండా గతంలో ఖానాపూర్ కడం పెంబి మండలాల్లోంచి చైర్మన్ పదవి చేశారు కాబట్టి ఈసారి దస్తురాబాద్ మండల ప్రాంతానికి పదవి ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం కూడా జరుగుతుంది ఈ విధమైన పరిస్థితుల్లో ఎమ్మెల్యే ఎవరికీ చైర్మన్ పదవి ఇచ్చునోనని నాయకులకు అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నట్టు తెలుస్తుంది కానీ ఎమ్మెల్యే అందరికీ ఆమోదయోగ్యమైన వ్యక్తికే చైర్మన్ పదవి ఇస్తారని కూడా సీనియర్ నాయకులు నమ్మకంగా ఉన్నట్టు తెలుస్తుంది

చైర్మన్ పదవికి ఎమ్మెల్యే కి దరఖాస్తు చేసుకున్న వారిలో సీనియర్ నాయకులు రాస మల్ల అశోక్ న్యాయవాది దుర్గా భవాని బెల్లాల్ భూషణ్ మ్యాదరి రాజేశ్వర్ దుర్గం మల్లేష్ మైస శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే కి దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు

రాస మల్ల అశోక్ న్యాయవాది రాస మల్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకుని ఉన్నటువంటి వ్యక్తి గత 10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీ మారకుండా పార్టీ నే నమ్ముకుని ఉన్న ఏకైక దళిత నాయకుడని చెప్పవచ్చు టిఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఉన్న వ్యక్తి అని తెలుస్తుంది గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి పార్టీకి సేవ చేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పడ్డాడు అని ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకుడిగా మరియు యువజన కాంగ్రెస్ ఖానాపూర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు ఖానాపూర్ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులుగా పనిచేశారు ప్రస్తుతం నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు అసెంబ్లీ ఎన్నికల కన్నా సంవత్సరం ముందు నుండి ఖానాపూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పనిచేస్తున్నారు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అయిన బొజ్జు పటేల్ కు అత్యంత నమ్మక వ్యక్తిగా బొజ్జు పటేల్ గెలుపు కోసం నిరంతరం కష్టపడ్డ వ్యక్తిగా గుర్తింపు ఉంది బొజ్జు పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నాటి నుండి అతని ఆదేశాల మేరకు పనిచేశాడు అని కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో మండలంలో ముందుండి నడిపించిన వ్యక్తిగా ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామంలో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం చాలా విజయవంతంగా చేసిన వ్యక్తిగా కూడా గుర్తింపు ఉంది అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని లక్ష్యంగా జరిగిన ఎన్నికల్లో స్థానిక ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణక్క కోసం ఒక ప్రత్యేకమైన పద్ధతిలో ప్రచారంలో పాల్గొన్న వ్యక్తిగా గుర్తింపు ఉన్న వ్యక్తి అని మరియు సీనియర్ నాయకుల్లో ఒక వ్యక్తి రాస మల్ల అశోక్ అని గుర్తింపు ఉంది గతంలో కాంగ్రెస్ అభ్యర్థులు హరి నాయక్ రథోడ్ రమేష్ ఎన్నికల్లో కూడా పనిచేసిన సీనియర్ నాయకుడు అని గుర్తింపు ఉంది ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో బొజ్జు పటేల్ కి అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో నూతన ఉత్సాహంతో బోజ్జు పటేల్ కోసం పనిచేసిన వ్యక్తిగా గుర్తింపు ఉంది

ప్రస్తుతం నిర్మల్ జిల్లా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా స్థాయిలో అనేక ఉద్యమాల్లో పాల్గొంటున్న వ్యక్తి అని చెప్పవచ్చు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల నిరుద్యోగుల పక్షాన పోరాడిన సందర్భాలు అనేకం భూ సమస్యలపై మానవ హక్కుల కోసం పోరాడిన సందర్భాలు కూడా ఉన్నాయి ఇలా అనేక ఉద్యమాలు చేసిన వ్యక్తిగా జిల్లాలో గుర్తింపు ఉన్న వ్యక్తి అని చెప్పవచ్చు మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాలు పెద్ద నోట్ల బంది, గ్యాస్ ధరల గురించి అనేకసార్లు రోడ్లపై ధర్నాలు, అగ్ని వీర్ గురించి ధర్నాలు, మణిపూర్ గురించి ధర్నాలు, పెట్రోల్ డీజిల్ గురించి ధర్నాలు, జీఎస్టీ గురించి ధర్నాలు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆ సమయంలో దళితులకు మూడెకరాల భూమి గురించి,, రైతు రుణమాఫీ గురించి అనేక సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడ్డ వ్యక్తిగా గుర్తింపు ఉన్న వ్యక్తి అని చెప్పవచ్చు దుర్గ భవాని జిల్లా మహిళా అధ్యక్షురాలు

జిల్లాలో సీనియర్ నాయకురాలుగా గుర్తింపు ఉన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వ్యక్తిత్వం గల వ్యక్తి ఉమ్మడి జిల్లా ఉన్నప్పటినుండి పార్టీ కోసం పనిచేసిన మహిళ నాయకురాలు గా గుర్తింపు ఉంది అని చెప్పొచ్చు ప్రస్తుతం నిర్మల్ జిల్లా మహిళ అధ్యక్షురాలుగా పనిచేస్తున్న ఆమె కూడా పార్టీలో సీనియర్ నాయకురాలు కాబట్టి చైర్మన్ పదవీకోసం ప్రయత్నంలో ఉన్నట్టు తెలుస్తుంది.

దుర్గం మల్లేష్

ప్రస్తుతము దస్తురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఉన్న దుర్గం మల్లేష్ కూడా చైర్మన్ పదవికోసం ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తుంది.

మ్యాదరి రాజేశ్వర్

ఖానాపూర్ లోని అంబెద్కర్ నగర్ కాలనికి చెందిన రాజేశ్వర్ కూడా చైర్మన్ పదవికోసం ప్రయత్నిస్తున్నారు

ఎవరి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు మరి

ఈ ఏ ఏం సి పదవి ఎవరినీ వరించునో.

## ఎస్ డబ్ల్యు సి హమాలీ యూనియన్ నాయకులతో చర్చలు .



హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

ఈరోజు హుజూర్నగర్ లో మాట్లాడుతున్న రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి హుజూర్నగర్ ఎస్ డబ్ల్యూ సి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్, యూనియన్ నాయకులు చింతకాయల రాము,కందుల వెంకన్న,గుంజ వెంకన్న తదితరులు, ఈ సందర్భంగా నాగన్న గౌడ్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన అ సంబద్ధ కార్మిక వ్యతిరేక చట్టాల వల్ల పిఎఫ్ సైతం, కార్మికులకు అందటానికి ఇబ్బందులకు గురవుతున్నారని, కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా తీసుకురావడం వల్ల యాజమాన్యాలు, కార్మికుల పట్ల గుత్తాధిపత్యంగా వ్యవహరించటం వల్ల, వేతన్ సరియైన వేతనాలు కూడా చెల్లించటం లేదని, త్వరలో కేంద్ర కార్మిక సంఘాలతో జాతియ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి నేతృత్వంలో దేశవ్యాప్తంగా, కార్యాచరణ చేపట్టబోతున్నట్లు నాగన్న గౌడ్ తెలిపినారు,

## గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో మంచి నీటి కష్టాలు

హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

సూర్యాపేట జిల్లా..గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో మంచినీటి కష్టాలు మూడు నాలుగు రోజులకు ఒకసారి ట్యాంకర్ తో నీళ్ల సప్లై. చెరువులు, బావులు పూర్తిగా ఎండిపోవడంతో నీటికష్టాలు.ఖాళీ బిందెలతో నీళ్లు కరువంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న మహిళలుఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.గత కొన్ని నెలలుగా నీళ్లు రాక ఇబ్బందులకు గురై అవుతున్నాము.గ్రామ స్పెషల్ ఆఫీసర్ కూడా పట్టించుకోవడం లేదు గ్రామంలో బోర్లు,బావులు,చెరువులు ఎండి పోయి నీళ్లు కరువు వచ్చింది.గ్రామంలో విష జ్వరాలు స్థానికులకు రావడం వల్ల దూరం నుంచి నీళ్లు తెచ్చుకొలేని పరిస్థితి ఏర్పడింది.సాగర్ నీళ్ల ద్వారా చెరువులు నింపాలని కోరుతున్నారు.

## మెదక్ బోనాల పండగ లో పాల్గొన్న కలెక్టర్



హైదరాబాద్, జూలై 28( ( (అక్షరంన్యూస్

మెదక్ జిల్లా కలెక్టర్ దంపతులు రాహుల్ రాజు శ్రీజలి

చిన్న శంకరంపేట-మెదక్, ఉదయం ప్రతినిధి జూలై-28:లితెలంగాణ వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకునే పండగ బోనాల పండుగ కార్యక్రమంలో మెదక్‌జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు దంపతులు ఆదివారం పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా బోనం ఎత్తిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లితారక రామ్ నగర్ కాలనీ నల్ల పోచమ్మ దేవతకు వైభవంగా బోనాల సమర్పించిన జిల్లా కలెక్టర్ దంపతులు శ్రీజ రాహుల్ రాజు.మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా మెదక్ పట్టణంలోని తారక రామ నగర్ కాలని లో ఉన్న నల్ల పోచమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి ,బోనం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఆషాఢ బోనాల పండగ అంటే గ్రామదేవత అమ్మవారిని పూజించే పండుగ, బోనం ఫ్రకృతి అనగా బోనం అంటే భోజనంఅనియు, దీన్ని కొత్తకుండలో వండి ప్రదర్శనగా వెళ్లి గ్రామదేవతలకు భక్తి ప్రపత్తులతో సమర్పిస్తారని ఆయన అన్నారు. చిన్నముంతలో పానకం పోస్తారని, దానిపై దివ్వె పెట్టి బోనంపై జ్యోతిని వెలిగించి, జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు చెప్పారు.

తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలను భక్తి ప్రపత్తులతో నైవేద్యాన్ని బోనం పేరుతో సమర్పిస్తుంటారని కలెక్టర్ చెప్పారు. బోనాలు పండుగను రాష్ట్ర పండుగగా ఉన్నది కాబట్టి బోనాల పండుగ మరింత శోభను సంతరించుకున్నదిఅనియు, సాధారణ ప్రజలే కాదు ప్రభుత్వ ఉన్నతాధికారులు కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకుంటున్నారని కలెక్టర్ రాహుల్ రాజ్ చెప్పారు.ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడి పంటలు,సుఖ సంతోషాలతో, ఆనందమయం గా ఉండలని వర్షాలు సమృద్ధి గా పడి పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నరని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు..



**ఖమ్మం/తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్):** ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం తల్లాడ పట్టణంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం..తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామానికి చెందిన నల్లగొర్ల కృష్ణ తల్లాడ బస్టాండు ప్రాంగణంలో ద్విచక్ర వాహనంపై నుండి బయటకు వస్తుండగా ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కృష్ణ ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఈ విషయం తెలుసుకున్న తల్లాడ పోలీసులు 108 ద్వారా మెరుగైన వైద్య సేవల నిమిత్తం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## గార్లబడ్డు శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఖమ్మం/ వైరా జూలై 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని కార్ ట్రావెల్స్ టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో గార్లఒడ్డు శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వైరా పట్టణం నుండి టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో కార్లతో గార్లొడ్డు దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనియన్ ఆధ్వర్యంలో గార్ల వద్దు లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో స్వామివారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని యూనియన్ నాయకులు తెలిపారు. యూనియన్ సభ్యులందరికీ స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ రేచర్ల రామారావు యూనియన్ కమిటీ సభ్యులు, డ్రైవర్స్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

## జక్కంపూడి కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల యుగంధర్..







**ఖమ్మం/ తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి మృతి చెందిన విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మల యుగంధర్ ఆదివారం జక్కంపూడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుమారులు జక్కంపూడి రాము, కిషోర్ లను పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. జక్కంపూడి సోదరులు చంద్రశేఖర్ తో పాటు ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి ధైర్యం కల్పించారు. తొలుత కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఉన్న పలువురు నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు



**ఖమ్మం/ వైరా జూలై 28 (అక్షరంన్యూస్) :** ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బెస్ట్ టీచర్స్ అవార్డు ఫంక్షన్లో రాష్ట్ర సమాచార శాఖ రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైరాగ చెందిన ఠాగూర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ సంక్రాంతి రవికుమార్ హాజరై మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమత సూపర్ జెమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమా శంకర్ వైరా ఠాగూర్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ సంక్రాంతి కుమార్, తదితరులు ఉన్నారు.?

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఆది శ్రీలక్ష్మి, రాధా లక్ష్మి..

**- మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేతులమీదుగా అవార్డు అందజేత..**





**ఖమ్మం/వైరా జూలై 28 (అక్షరంన్యూస్):** వైరాలో విద్య రంగంలో దూసుకుపోతున్న విజ్ఞాన్ పబ్లిక్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు శేషు కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార సభలో ఉత్తమ టీచర్లుగా ఇరువురు టీచర్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన వారిలో వైరాకు చెందిన ఆది శ్రీలక్ష్మి, రాధాలక్ష్మి ఉన్నారు. వీరికి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర చేతుల మీదుగా బెస్ట్ టీచర్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం జయప్రకాష్, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. విద్య రంగంలో పిల్లల భవిష్యత్తు కోసం తోడ్పడుతున్న ప్రైవేట్ టీచర్లకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉత్తమ టీచర్లు మాట్లాడుతూ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచిందని, రెట్టింపు ఉత్సాహంతో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతామని అన్నారు.

# పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ..









**ఖమ్మం /తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్):** వైరా: అనారోగ్య సమస్యతో మరణించిన, చికిత్స పొందుతున్న పార్టీ శ్రేణుల ఇళ్ళకు వెళ్లి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కూసుమంచి మండలం జుజుల్ రావు పేట గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల నరసింహారావు, రాజుపేట లో ప్రభాకర్ రెడ్డి సతీమణి మరణించగా వారి మృతదేహాల వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వైరా మండలం లో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి పర్యటించారు. రెబ్బవరంలో భాస్కర్ నాయుడు తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వల్లాపురం గ్రామంలో వేల్పుల రామారావుకు శస్త్ర చికిత్స జరగగా.. వారి నివాసానికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద ఖలీల్ నివాసానికి వెళ్లి.. ఇటీవల ఆయన తల్లి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, శ్రీను, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కూసుమంచి, తిరుమలాయపాలెం ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్, మంగీలాల్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు శివరామకృష్ణ, జొన్నలగడ్డ రవి, రామ సహాయం మాధవి రెడ్డి, హఫీజుద్దీన్, మంకెన వాసు, బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, ఎడవల్లి రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శీలం వీరభద్రం, పుల్లారెడ్డి, రామిరెడ్డి, పెంద్ర అంజయ్య, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగంకు సరైన ప్రాధాన్యత లేదు

**- సీతారామ ప్రాజెక్ట్ కు రెండు వేల కోట్ల రూపాయలకు కేటాయింపు పెంచాలి**



**ఖమ్మం/ వైరా జూలై 28 (అక్షరంన్యూస్)వైరా:** కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో లో వ్యవసాయ రంగం కు సరైన ప్రాధాన్యత లేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన స్టడీ సర్కిల్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2024-25 ఆర్థిక సంవత్సరం కు ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ రంగం కు నిధులు కోత పడింది అని అన్నారు. రుణమాఫీ 40000 వేల కోట్ల రూపాయలు మొదటి అంచనా వేసి తర్వాత 31000 వేల కోట్ల రూపాయలు కు తగ్గింపు చేసి రాష్ట్ర బడ్జెట్లో 260000 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు అని, రైతు భరోసా కి 15000 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం కాలం లో కేటాయింపు ఉంటే ఎకరాకు ఐదు వేల రూపాయలు పెంచిన తర్వాత మరింత కేటాయింపు పెంచాలి అలాకాకుండా అదే నిధులు కేటాయింపు తో సాగు లో ఉన్న భూమి కి కూడా కోత పడే అవకాశం ఉందని అన్నారు, కౌలు రైతులకు భరోసా అందించే ప్రయత్నం బడ్జెట్లో లేదు అన్నారు. సాగు నీటి ప్రాజెక్టులు కూడా ప్రాధాన్యం క్రమం లో నిధులు కేటాయింపు లేదని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల సాగు భూమి కి సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ కు 687 కోట్ల రూపాయలు కేటాయింపు కంటితుడుపు చర్య అన్నారు, సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాల్సిన అవసరం ఉందని అందుకు రెండు వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సవరించి కేటాయింపు పెంచాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు సబ్సిడీ ఫసల్ భీమా కు నిధులు కోత విధించింది అని అన్నారు , మారిన వాతావరణ పరిస్థితుల్లో వ్యవసాయ ఉత్పత్తుల దిగుబడులు గణనీయంగా తగ్గి రైతులు పెట్టుబడులు కూడా తిరిగి రాక రైతులు ఆర్థిక సంక్షోభం లో ఉన్న నేపథ్యంలో వ్యవసాయ రంగం కు మరింత ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు.ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి కోట ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో ఇరవై శాతం అప్పులు, వడ్డీ చెల్లింపులు కు పోతాయి అని అన్నారు, కార్పొరేట్ టాక్స్ పెంచకుండా సంక్షేమ పథకాలను అమలు చేయడం సాధ్యం కాదని లేదంటే ప్రజలపై భారం వేయడం మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు,సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాజీ ఎంపిపి బొంతు సమత, వడ్లమూడి మధు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ జన్మదిన వేడుకలు








**ఖమ్మం/ వైరా జూలై 28 (అక్షరంన్యూస్):** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ అధ్వర్యంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భం గా లయన్స్ కంటి హాస్పిటల్ నందు 15 మంది పేసెంట్స్ కు ఉచితం గా కంటి ఆపరేషన్స్ చేసారు 30 మంది వృద్ధులకు నిత్యావసర సరుకులు అందించారు. రోడ్డు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న మంగమ్మ కు తోపుడు బండి అందించారు మరియు హరితహారం లో భాగం గా మొక్కలను నాటారు పేసెంట్స్ మరియు క్లబ్ సభ్యులు అందరికి బ్రేక్ ఫాస్ట్ అందించారు. కేక్ కట్ చేసారు. వృద్ధులకు మరియు క్లబ్ సభ్యులు అందరు శుభాకాంక్షలు తెలిపి శాలువాలు తో సత్కరించారు. అనతరం డాక్టర్ మాట్లాడుతూ పుట్టినరోజు ను ఇంత ఘనంగా నిర్వహించిన ఆర్గనైజర్ ఉంద్రు శ్యామ్ బాబు ని క్లబ్ సభ్యులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమము లో జిఎస్ టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, డిజిఎస్ లగడపాటి ప్రభకరరావు, మున్సిపల్ చైర్మన్ సుతకాని జైపాల్, కాపా గోపాలరావు, జెసి ఉంద్రు వరలక్ష్మి, వైస్ ప్రసిడెంట్ గంగవరపు కిషన్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, సూర్యదేవర శ్రీధర్, ఎనమద్ది శ్రీను, మచ్చా రామారావు, మర్రికంటి శివా, కొమ్మినేని అశోక్, కె గోపి, ఉంద్రు అజయ్, ఉంద్రు జస్వంత్, లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని కైవసం సింధు ప్రియా..







**- అభినందించిన పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు..**








**ఖమ్మం/ తల్లాడ జూలై 28 (అక్షరంన్యూస్):** గోవాలో జరిగిన 18వ జాతీయస్థాయి యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ గేమ్స్ ఛాంపియన్షిప్ పోటీలో తల్లాడ మండలం రంగం బంజర గ్రామానికి చెందిన ధర్మసోత్ దశరథ్ నాయక్, శిల్పా దంపతుల కుమార్తె గిరిజన సింధుప్రియ బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. మొదటి నుంచి గేమ్స్ అంటే చాలా ఇష్టం వాళ్ల నాన్నకి.ఖమ్మం ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ లో బి.జడ్.సి సెకండియర్ చదువుతున్న ధర్మసోత్ సింధుప్రియ జాతీయస్థాయిలో 400 మీటర్లు పరుగు పందెం పోటీలలో బంగారు పతకం సాధించింది, సింధు ప్రియా పరుగు పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు అంతర్జాతీయ పరుగు పోటీలకు మన దేశం తరపున అర్హత సాధించింది. ఇంటర్నేషనల్ యూత్ గేమ్స్ చాంపియన్షిప్ నేపాల్ దేశంలోని పోకార పట్టణంలో 2024 సెప్టెంబర్ 1 నుండి 6 వరకు నేషనల్ యూత్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ ఇండియా తరపున పాల్గొనబోతుంది. మన దేశం తరపున పరుగు పందాల్లో గోల్డ్ మెడల్ సాగిస్తానని వారు అన్నారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

